మానేరు **జనత**®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

10.2.2025 సోమవారం Monday | సంపుటి (Volume): 09 సంచిక (Issue) : 300 | పేజీలు : 8 Pages : 8 | Published from : Karimnagar


# హిట్‌మాన్ షో

కెప్టెన్ ఇన్నింగ్స్

భారత్ అలవోక విజయం

రాణించిన గిల్, జడేజా

సిరీస్ టీమ్‌ఇండియా కైవసం

డకెట్, రూట్

పోరాటం వృథా



07


సమస్య ఏదైనా

జనం కోసం జనతా..

ఇదే మా ఆహ్వానం

ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా

ప్రజా సమస్యలను వెలికితీసి..

వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా

మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి

అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ

నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..

రండి..మీ కలాన్ని కదపండి..

మీ గళాన్ని వినిపించండి.

అందరం కలిసికట్టుగా..

"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!

మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!

జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..

సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251

- ఎడిటర్



# ఛత్తీసగఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

31 మంది నక్సల్స్ మృతి.. వారిలో 11 మంది మహిళలు

- మృతుల్లో పలువురు అగ్ర నేతలు ఉన్నట్లు సందేహాలు
- తెలుగువారు భాస్కర్, ప్రకాశ్ కూడా ఉన్నట్లు ప్రచారం
- ఇద్దరు జవాన్ల మృతి.. మరో ఇద్దరు జవాన్లకు గాయాలు
- ఛత్తీసగఢ్‌లోని బీజాపూర్ అడవుల్లో కాల్పులు
- నక్సల్స్‌కు భారీ నష్టం.. 2 నెలల్లో 81 మంది హతం



చర్ల, జనతా న్యూస్: ఛత్తీసగఢ్ అడవుల్లో మరోమారు తుపాకీ గర్జించింది. పోలీసులు-మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో బీజాపూర్‌లోని ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతం నెత్తురోడింది. ఆదివారం ఉదయం నుంచి ప్రారంభమైన ఎన్‌కౌంటర్‌లో గ్రనేడ్ లాంచర్లతో మావోయిస్టుల దాడులు.. అధునాతన ఆయుధాలతో జవాన్ల ఎదురుకాల్పులతో అటవీ ప్రాంతం దద్దరిల్లిపోయింది. ఆదివారం రాత్రి కడపటి వార్తలందేసరికి.. 31 మంది మావోయిస్టుల మృతదేహాలు.. పెద్ద సంఖ్యలో ఏకే-47, ఇతర తుపాకులు లభ్యమయ్యాయి. 15 మృతదేహాల వద్ద ఏకే-47, ఆటోమేటెడ్ గన్స్ లభించడంతో.. వారంతా తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీసగఢ్ రాష్ట్రాలకు చెందిన డివిజనల్, స్టేట్, సెంట్రల్ కమిటీకి చెందిన నేతలు/సభ్యులు అయ్యి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మిగతా 2 లో



# కులగణన సర్వే మళ్లీ చేయాలి

- బీసీలకు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి
- వారికి న్యాయం చేసే దాకా వదిలిపెట్టం
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**హైదరాబాద్, జనతా న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పుల తడక అని, కులగణన సర్వేను శాస్త్రీయంగా మళ్లీ చేపట్టాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఉద్దేశపూర్వకంగా బీసీల జనాభాను తగ్గించిన సీఎం రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలన్నారు. ఎన్నికల ప్రచారంలో, అధికారంలోకి వచ్చాకా బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, వారికి న్యాయం చేసే వరకు వదిలిపెట్టమని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం భారాస బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలతో మిగతా 3 లో

# దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

## తప్పనిసరైతే నేను చొరవ తీసుకుంటా



- 'తెలంగాణ రైజింగ్' 4 కోట్ల మంది ప్రజల స్వప్నం
- మా రాష్ట్రానికి కేంద్రం ఎందుకు మద్దతు ఇవ్వదు?
- ఒకే దేశం.. ఒకే ఎన్నిక నినాదం వెనుక ప్రధానమంత్రి మోదీ రహస్య ఎజెండా
- 'మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్' సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

"కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు, భాజపాయేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాల కు మద్దతుగా నిలవడం లేదు. వివక్ష చూపుతోంది. రాష్ట్రాల హక్కుల రక్షణ కు దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళ నాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తో పాటు పుదుచ్చేరి ప్రజలు ఏకమ వ్వాలి. తప్పనిసరైతే ఈ విషయంలో నేను చొరవ తీసుకుంటా" అని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తున్నారా అని ప్రశ్నిం చారు. కేరళ రాష్ట్రం తిరువనంతపురం లో ఆదివారం నిర్వహించిన 'మాతృ భూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్' సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**హైదరాబాద్, జనతా న్యూస్:** "భారత ప్రభుత్వ విధానాల ఆధారంగానే మనం కుటుంబ నియంత్రణ పాటించాం. జనాభా ప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన చేపడితే మనకు (దక్షిణాది రాష్ట్రాలకు) అదనంగా నియోజకవర్గాలు రాకపోగా.. కొన్నింటిని కోల్పోతాం. అందుకే ఆయా రాష్ట్రాల్లో ఉన్న సీట్లకు అదనంగా 50 శాతం స్థానాలను పెంచాలని ప్రధాన మంత్రి మోదీకి సూచించా. జనాభా దామాషా ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేపడితే.. బీమారు(బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్) రాష్ట్రాల్లోని సీట్లతో.. కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చు. మిగతా 2 లో

# మణిపుర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా



03

## మరణంలోనూ ఐదుగురికి ప్రాణం పోసిన డాక్టరమ్మ



03

## కోర్టుల్లో అధిక శాతం పిటిషన్లు విడాకులవే..

- కమ్యూనిటీల వారీగా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి
- హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్



03



## కేజ్రీవాల్ ఓటమితో భారాసలో కలవరం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

02



## చిలుకూరు అర్చకుడిపై దాడి

సీఎస్ రంగరాజన్‌పై రామ రాజ్యం సేన ఘాతుకం

ప్రైవేటు సైన్యం ఏర్పాటుకు ఆర్థిక సాయానికి డిమాండ్

ఆలయ బాధ్యతలను అప్పగించాలని దౌర్జన్యం

ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి అరెస్టు

మిగతా వారి కోసం గాలింపు

04

# ముస్లింలను బీసీల్లో ఎలా చేర్చుతారు..?

## ఓట్ల కోసం ఒవైసీతో రేవంత్ కుమ్మక్కు


బీసీల స్థానాల్లో ముస్లింల పోటీకి కుట్ర

బీజేపీని అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తీ : సంజయ్

"ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారు..? బీసీల జాబితా ఏమైనా మీ అయ్య జాగీరా..? బీసీలను ఉద్ధరిస్తామని చెప్పుకునే బీసీ సంఘాలు ఏం చేస్తున్నాయి..? అధికారంలో ఎవరుంటే వారి అడుగులకు మడుగులొత్తుతున్నాయా..?" అని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు.



04



03

## బోనస్ ఇవ్వక రైతులను మోసం చేసిన ప్రభుత్వం

- రూ.432 కోట్ల బకాయిలు విడుదల చేయాలి
- సీఎం రేవంత్‌కు హరీశ్ బహిరంగ లేఖ



03

## కుంభమేళా కిటకిట..

200-300కి.మీ మేర ట్రాఫిక్ జామ్‌లు..!



## కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదు

- కులగణన సర్వే పారదర్శకంగా జరిగింది
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా- భారాస లోపాయికారీ ఒప్పందం
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్



# ఛత్తీసగఢ్‌లో ఎన్‌కౌంటర్..

(మొదటిపేజీ తరువాయి)

మృతులను ఇంకా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మావోయిస్టుల కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతిచెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బస్తర్ ఐజీ సుందర్‌దాస్ కథనం ప్రకారం.. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మూడు రాష్ట్రాల మావోయిస్టులు సమావేశమైనట్లు ఉప్పందుకున్న డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, కోబ్రా బలగాలు.. ఆదివారం తెల్లవారుజాము నుంచి కూంబింగ్ ప్రారంభించాయి. 650 మంది కూంబింగ్‌లో పాల్గొనగా.. ఉదయం 8 గంటలకు మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో.. రెండు వైపులా కాల్పులు మొదలయ్యాయి. ఆదివారం మధ్యాహ్నానికి 12 మంది నక్సల్స్ మృతిచెందగా.. సాయంత్రానికి ఆ సంఖ్య 31కి చేరింది. వారిలో 11 మంది మహిళలు. కాగా, మృతుల సంఖ్య పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టుల కాల్పుల్లో నలుగురు జవాన్లు–డీఆర్జీ హెడ్‌కానిస్టేబుల్ నరేశ్‌ధ్రువ, ఎస్టీఎఫ్ కానిస్టేబుళ్లు వసిత్ రౌతే, గులాబ్ మాండవి, డీఆర్జీ కానిస్టేబుల్ జగ్గు కల్ము తీవ్రంగా గాయపడ్డారు. వారిని హెలికాప్టర్‌లో రాయ్‌పూర్ ఆస్పత్రికి తరలించగా.. నరేశ్‌ధ్రువ, వసిత్ రౌతే చికిత్స పొందుతూ మృతిచెందారు. మిగతా ఇద్దరు జవాన్లకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు.

అందింది. ఛత్తీసగఢ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల వేళ.. వీరు కీలక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. రాష్ట్రంలో పలు పంచాయతీలతో పాటు.. రాజధాని నగరం రాయ్‌పూర్ మునిసిపల్ ఎన్నికలు జరగనున్నాయి. దాంతో పోలీసులు శనివారం అర్ధరాత్రి నుంచి వ్యూహాత్మకంగా నక్సల్స్‌ను చుట్టుముట్టేందుకు ప్రణాళిక రూపొందించారు. ఆదివారం తెల్లవారుజామున సుమారు 650 మంది జవాన్లతో నాలుగు వైపుల నుంచి కూంబింగ్ ప్రారంభించారు. ఉదయం 8 గంటల సమయంలో నక్సల్స్ తారసపడడంతో.. ఇరువైపులా హెూరాహెూరీ కాల్పులు జరిగాయి. కాగా.. ఈ ఎన్‌కౌంటర్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పెచ్చర్లకు చెందిన అడెల్లు అలియాస్ భాస్కర్, మందమర్రికి చెందిన ప్రశాశ్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కాగా, గతేడాది నుంచి మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బలు తగులుతున్నాయి. 2024లో 219 మంది నక్సల్స్ చనిపోగా.. వెయ్యి మంది వరకు లొంగిపోయారు. ఈ ఏడాది కూడా నేషనల్ పార్క్ ఎన్‌కౌంటర్‌తో కలిపి.. గడిచిన 40 రోజుల్లో మొత్తం 81 మంది నక్సలైట్లు మృతిచెందారు. గరియాబంద్‌లో 16, గంగలూరులో 8, పూజారి కాంకేర్‌లో 12 మంది నక్సల్స్ హతమయ్యారు.

### ఒకేచోట.. 3 రాష్ట్రాల నక్సల్స్

గడిచిన ఏడాది కాలంగా వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టుల తరఫున భారీ నష్టం వాటిల్లింది. దీంతో.. ఉన్న క్యాడర్‌ను కాపాడుకుంటూ.. పునర్నిర్మాణంపై తెలంగాణ, మహారాష్ట్ర(గడ్చిరోలి కమిటీ), ఛత్తీసగఢ్(నేషనల్ పార్క్ కమిటీ, మద్దేడు కమిటీ)కు చెందిన మావోయిస్టులు నేషనల్ పార్క్‌లో సమావేశమైనట్లు పోలీసులకు సమాచారం

### 2026కల్లా నక్సలిజం అంతం: షా

దేశంలో నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హెూమంత్రి అమిత్‌షా పునరుద్ఘాటించారు. బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు ప్రాణాలు కోల్పోవడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి తర్వాత.. దేశంలో నక్సలిజం వల్ల ఏ ఒక్క పౌరుడి ప్రాణాలు కూడా పోకూడదని ఆకాంక్షించారు.

# విచక్షణ మరచి.. కుమారుడి ప్రాణం తీసి

- పాఠశాల నుంచి ఇంటికి ఆలస్యంగా వచ్చాడని తండ్రి ఆగ్రహం
- మద్యం మత్తులో పిడిగుద్దులు, తన్నులు
- దెబ్బలకు తాళలేక బాలుడి మృతి



**చౌటుప్పల్ :** పాఠశాల నుంచి ఇంటికి ఆలస్యంగా వచ్చాడని ఓ తండ్రి మద్యం మత్తులో విచక్షణ మరచి కుమారుడిని తీవ్రంగా కొట్టడంతో మృతి చెందాడు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో ఈ దారుణ ఘటన శనివారం రాత్రి చోటుచేసుకోగా.. ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ మండలం ఆరేగూడేనికి చెందిన కట్ట సైదులు లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భార్య నాగమణి, ముగ్గురు కుమారులు ఉన్నారు. మూడో కుమారుడు భానుప్రసాద్(14) ఓ ప్రైవేట్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. పిల్లల చదువు నిమిత్తం కుటుంబమంతా చౌటుప్పల్‌లో నివాసముంటోంది. భానుప్రసాద్ చదివే పాఠశాలలో శనివారం వీడ్కోలు వేడుక నిర్వహించారు. దీంతో అతను రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఇంటికి తిరిగివచ్చాడు. అప్పటికే సైదులు మద్యం తాగి ఇంటికి వచ్చాడు. అసలు విషయం తెలుసుకోకుండానే ఇంటికి ఎందుకు ఆలస్యంగా వచ్చావంటూ కుమారుడిని విచక్షణా రహితంగా కొట్టాడు. ఛాతీ, ఇతర భాగాలపై పిడిగుద్దులు గుద్దడం, కాలితో తన్నడంతో భానుప్రసాద్ అపస్మారక స్థితికి చేరుకున్నాడు. చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం వద్దని వైద్యులకు చెప్పి మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చారు. అర్ధరాత్రి ఆరెగూడెంకు తరలించారు. పోలీసులకు తెలిస్తే సైదులుపై కేసు నమోదవుతుందని, జైలుకు పోతాడని బంధువులు, స్థానికులు భావించారు. మృతదేహాన్ని దహనం చేసేందుకు హడావుడిగా ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం పది గంటలకు శ్మశానవాటికకు తరలించారు. పోలీసులకు సమాచారం అందడంతో చితికి నిప్పంటించే ముందు అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. తల్లి నాగమణి నుంచి ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు. భానుప్రసాద్ చదువుకోవడంతో పాటు తల్లిదండ్రులకు వ్యవసాయ పనులకు సాయం అందించేవాడని స్థానికులు తెలిపారు. సైదులును పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమాచారం.

# కేంద్రం వివక్షపై దక్షిణాది ఏకమవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన పని లేదు. తెలంగాణ 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ అయితే.. అది భారతదేశ వృద్ధికి ప్రయోజనం కాదా? మరి మా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు మద్దతుగా నిలవడం లేదు? తెలంగాణ రైజింగ్ అనేది నినాదం కాదు.. 4 కోట్ల ప్రజల స్వప్నం. ప్రపంచంలో అత్యుత్తంగా తెలంగాణను తీర్చిదిద్దాలనేది మా లక్ష్యం.

### ప్రధాని వైఖరి ప్రజాస్వామ్యానికి ముప్పు

ఈ దేశం రాష్ట్రాల సమాఖ్య. ఆయన రాష్ట్రాల ప్రాథమిక హక్కులను విస్మరించలేరు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, భాజపా వారు ప్రతి దానిని వాళ్ల నియంత్రణలోకి తెచ్చుకుంటున్నారు. రాష్ట్రాలను ఆధీనంలోకి తెచ్చుకోవాలనుకుంటున్నారు. వాటిని స్థానిక సంస్థలుగా మార్చాలని చూస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు. మన రాష్ట్రాల్లో.. మన నిధులతో.. మన సంస్కృతితో సంబంధమున్న యూనివర్సిటీలకు కేంద్రమే వీసీలను నియమించేలా మార్పులు తెస్తున్నారు. ఇది మన సంస్కృతిపై దాడి. నదుల అనుసంధానంలోనూ వారిది అదే విధానం. క్రమంగా ఒకదాని వెంట ఒకటి చొప్పున.. రాష్ట్రాల అధికారాలను లాక్కుంటున్నారు. ఇది కేంద్ర జాబితా.. ఇది రాష్ట్రాల జాబితా.. ఇది ఉమ్మడి జాబితా అని రాజ్యాంగం నిర్ణయించగా మోదీ మాత్రం అంతా కేంద్రం చేతిలోనే ఉండాలనుకుంటున్నారు. మేధావులు దీనిపై ఆలోచన చేయాలి. పీవీ నర్సింహారావు, వల్లభ్‌భాయ్ పటేల్‌లు కాంగ్రెస్‌లో అనేక హెూదాల్లో పనిచేశారు. వాళ్లు అసలుసిసలు కాంగ్రెస్ నేతలు. అలాంటి వారిని కాంగ్రెస్ వ్యతిరేకులుగా భాజపా ముద్రవేసే ప్రయత్నం చేస్తోంది.



### ప్రజలు ఓటు వృథా కాకూడదనుకుంటున్నారు

ఈ మధ్య కాలంలో ప్రజలు ఎన్నికల్లో ప్రతిపక్షం.. అధికార పక్షం వైపే చూస్తున్నారు. మూడో పార్టీకి అంతగా అవకాశం ఇవ్వడం లేదు. తెలంగాణ సహా మరే రాష్ట్రంలోనైనా రెండు పార్టీల మధ్యనే పోరు నడుస్తోంది. ఇప్పుడు ప్రజలు తమ ఓటు వృథా కావద్దనుకుంటున్నారు. కొత్తగా వచ్చిన ఈ మార్పును మనం గమనించాలి. వాళ్ల తీర్పును అర్థం చేసుకోవాలి.

### జాతీయ నాయకత్వం పేరుతో ఓట్లు అడగాలి

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు సోనియా గాంధీని ఎంతగానో గౌరవిస్తారు. కాంగ్రెస్ కార్యకర్తగా నేను సోనియా గాంధీ పేరుతో ఓట్లు అభ్యర్థించా. అలా చేయడం వల్ల పెద్ద ఎత్తున ఓట్లు సాధించాం. భాజపాను చూడండి.. సర్పంచి ఎన్నికలు వస్తే మోదీని సర్పంచి అభ్యర్థిగా చూపెడుతుంది! మున్సిపల్, స్థానిక ఎన్నికలు ఏవైనా కానివ్వండి.. భాజపా వాళ్లు మోదీకి ఓటు వేయండి అని అడుగుతారు. కాంగ్రెస్ ఆ లింక్‌ను మిస్ అవుతోంది. కాంగ్రెస్ లోకల్ నాయకులు ఎంతగానో కష్టపడతారు. కాంగ్రెస్ క్యాడర్ లోకల్ లీడర్ పేరుతో ఓట్లు అడుగుతారు. స్థానిక నాయకులు గట్టిగా పని చేసి జాతీయ నాయకత్వం పేరుతో ఓట్లు అడగాలి. ఉదాహరణకు 'రేవంత్‌రెడ్డికి ఓట్లు వేయండి' అని అడిగితే కొందరు ఆయన రెడ్డి.. ఆయనది అగ్ర కులం అంటారు. బీసీ, ఎస్సీ.. ఇలా రకరకాల సామాజిక భావనలు సృష్టిస్తారు. అదే స్థానిక నాయకులు జాతీయ నాయకత్వం పేరుపై ఓట్లు అడిగితే.. ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ భావనలే రావు. ఇది నా పరిశీలన. కాంగ్రెస్ పార్టీ కూడా ఆ దిశగా ఆలోచించాల్సి ఉంది. ఏ పార్టీకైనా, సంస్థకైనా ముఠాతత్వం(గ్రూపిజం) పనికిరాదు.

### వేగంగా అభివృద్ధి బాటలు

భారాస ప్రభుత్వం తెలంగాణ కోసం చేసింది ఏం లేదు. ఆ పార్టీ నాయకులు ఎన్నో వాగ్దానాలు చేశారే తప్ప వాటిని నెరవేర్చలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత.. వేగంగా అభివృద్ధికి బాటలు వేశాం. తెలంగాణను హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు జోన్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నాం. గోదావరి నీటిని మూసీలో కలపడం ద్వారా త్రివేణి సంగమంగా మార్చనున్నాం. దేశంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర దిక్కులకు అనుసంధానమై, దక్షిణాది రాష్ట్రాలకు ముఖద్వారంగా ఉన్న తెలంగాణ దేశానికి లాజిస్టిక్ సెంటర్‌గా ఉండాలని మేం ఆకాంక్షిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం.. అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ. గ్లోబల్ ఏఐ యూసేజ్ రిపోర్ట్ ప్రకారం.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంలో, తలసరి ఆదాయంలోనూ మేం ప్రథమ స్థానంలో ఉన్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



# కేజ్రీవాల్ ఓటమితో భారాసలో కలవరం

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్:** మద్యం కుంభకోణంలో భాగస్వామి కేజ్రీవాల్ దిల్లీలో ఓడిపోవడంతో భారాసలో కలవరం మొదలైనట్లుందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. పాత దోస్తు కాంగ్రెస్‌తో మరోసారి జతకట్టేందుకు కేటీఆర్ బహిరంగ ఆహ్వానం పలికారని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. 'కేసీఆర్ రాజకీయ జీవితం కాంగ్రెస్‌తోనే ప్రారంభమైంది. 2004లో కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికల్లో గెలిచారు. యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర మంత్రి అయ్యారు. 2014లో భారాసను కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకూ సిద్ధమయ్యారు. భారాస అధికారంలో ఉన్నప్పుడు కేవలం రూ.2లక్షలకే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం 10 ఎకరాల విలువైన స్థలాన్ని అప్పగించింది. పేదల ఇళ్ల కోసం మాత్రం స్థలం ఇవ్వలేదు. కాంగ్రెస్ జెండాపై గెలిచిన ఎమ్మెల్యేలు భారాసలో చేరి మంత్రులవుతారు. ఆ తర్వాత భారాస జెండాపై గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారు. రాష్ట్రపతిగా పోటీలో నిలబడ్డ ద్రౌపదీ ముర్మును ఓడించేందుకు ఈ రెండు పార్టీలు ఒక్కటయ్యాయి. ఈ రెండు పార్టీలను కలిపేందుకు మజ్లిస్ పార్టీ మధ్యవర్తిత్వం చేస్తోంది' అంటూ కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు.

### డబుల్ ఇంజిన్ సర్కారుతోనే తెలంగాణ అభివృద్ధి

దేశ రాజధాని దిల్లీలో 27 ఏళ్ల తర్వాత భాజపా అధికారంలోకి రావడం సంతోషంగా ఉందని, ఇది చారిత్రక విజయమని జి.కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీ ఎన్నికల్లో విజయం సందర్భంగా ఆదివారం భాజపా రాష్ట్ర కార్యాలయం వద్ద సంబరాలు నిర్వహించారు. టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నాయకత్వంతోనే దిల్లీ విజయం సాధ్యమైందని అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో దిల్లీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. తెలంగాణ కూడా అభివృద్ధి చెందాలంటే ఇక్కడా డబుల్ ఇంజిన్ సర్కారు రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థినిపై ఆటో డ్రైవరు లైంగిక దాడి

## ఆపై మరో యువకుడి అఘాయిత్యం



**నెల్లూరు :** బాలికను రోజూ పాఠశాలకు తీసుకెళ్లే ఆటో డ్రైవర్‌తోపాటు మరో యువకుడు ఆమెపై అఘాయిత్యానికి పాల్పడిన అమానుష ఘటన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నగర శివారులో ఉన్న ఓ పాఠశాలలో ఏడో తరగతి చదివే ఓ బాలిక రోజూ పాఠశాలకు ఆటోలో వెళుతుంటుంది. గత నెల 29న ఆ ఆటో నడిపే డ్రైవరు సతీష్‌కు బదులు కోవూరు సునీల్ ఆటో తీసుకుని వచ్చాడు. అతను ఆటోలో ఎక్కించుకుని తీసుకెళుతుండగా, వెనుక నుంచి సతీష్ ద్విచక్ర వాహనంపై అనుసరిస్తూ రూట్ చెప్పాడు. దారిలో బాలికకు వాంతి కాగా, ఆమెను ఇంటికి తీసుకెళతానని చెప్పి సతీష్ తన బైక్‌పై ఎక్కించుకొని కోడూరు బీచ్‌కు తీసుకువెళ్లాడు. అక్కడ ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. సాయంత్రం ఊళ్లోకి తీసుకువచ్చి పాఠశాల ఆటోలో ఎక్కించి వెళ్లిపోయాడు. తర్వాత ఆ ఆటోడ్రైవరు కోవూరు సునీల్ కూడా బాధితురాలిపై లైంగిక దాడికి ఒడిగట్టాడు. ఈ విషయం బయటకు చెబితే చంపుతానని బెదిరించి ఇంటి దగ్గర దింపాడు. 30వ తేదీన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆ బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి, 29న పాఠశాలకు రాలేదని చెప్పారు. దీంతో వారు కుమార్తెను నిలదీయగా జరిగిన విషయాన్ని చెప్పడంతో నెల్లూరు గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితులపై పోక్సో కేసు నమోదు చేశారు.



# కోర్టుల్లో అధిక శాతం పిటిషన్లు విడాకులవే..

- కమ్యూనిటీల వారీగా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి
- హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్

**హైదరాబాద్:** విడాకుల కోసం న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న వారి సంఖ్య పెరుగుతోందని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ అన్నారు. నమోదయ్యే పిటిషన్లలో ఎక్కువ శాతం ఇవే ఉంటున్నాయని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో ఇటీవల కమ్యూనిటీ మీడియేషన్ కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో.. బంధువులు, సన్నిహితుల్లో విడాకుల కేసులు లేని వారు చెయ్యి ఎత్తాలని కోరగా హాజరైన 600 మంది వాలంటీర్లలో కేవలం నలుగురు మాత్రమే చెయ్యి ఎత్తినట్లు చెప్పారు. ఇది ప్రస్తుత పరిస్థితులకు అద్దం పట్టే అనుభవమన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని సంస్కృతి రాజ్‌భవన్ కమ్యూనిటీ హాల్‌లో మూడు రోజుల 'కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్ల శిక్షణ' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. "వర్గాల వారీగా కమ్యూనిటీ సెంటర్లను ఏర్పాటు చేసి అక్కడే రాజీమార్గంలో కేసులను పరిష్కరించొచ్చు. ఈ విధానం కేరళలో ప్రారంభమైంది. ఆయా వర్గాలకు చెందిన విశ్రాంత అధికారులు, ఉన్నత స్థానంలో ఉన్నవారు ఇందులో భాగస్వాములు అవుతున్నారు. నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సెంటర్ ద్వారా 142 కేసులకు 72, కామారెడ్డిలో 20కి 9 కేసులు పరిష్కారమయ్యాయి. కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ఏర్పాటు, సమస్యల పరిష్కారంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో మనోవిజ్ఞాన వేత్తలు, నిపుణులు సూచనలు చేస్తారు. వాటిని వాలంటీర్లు తప్పకుండా ఆచరించాలి" లని జస్టిస్ సుజయ్ పాల్ సూచించారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ.. ఇండోర్‌లో 22 కమ్యూనిటీ సెంటర్లు ఏర్పాటు చేయగా కోర్టు బయటే 5 వేలకు పైగా కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. సమాజంలోని అన్నివర్గాల వారినీ ఇందులో భాగం చేశామన్నారు. వ్యాపార, ధార్మిక సంస్థకు చెందిన వ్యక్తులతోపాటు విలేకరులు, విద్యావేత్తలు, విశ్రాంత ఉన్నతాధికారులు స్వచ్ఛందంగా భాగస్వాములు అవుతున్నారని, హైదరాబాద్‌లో పని చేయడానికి ముందుకొచ్చిన వాలంటీర్లకు అభినందనలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి రవికుమార్, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ పంచాక్షరి, హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ డైరెక్టర్ ఏజే జవాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ప్రీ-గ్రౌండింగ్ సమావేశాలకు ఏర్పాట్లు



- గ్రామాల్లో లబ్ధిదారులకు నిబంధనల వివరణ
- వారం రోజుల్లో పూర్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 09 :** రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను అధికారులు తయారు చేశారు. ఈ మేరకు ఇళ్ల గ్రౌండింగ్ కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా మొదట ఆయా గ్రామాల్లో ప్రీ-గ్రౌండింగ్ సమావేశాల ఏర్పాటుకు యంత్రాంగం సిద్ధమవుతోంది. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని ఎలా నిర్మించుకోవాలి, నిర్మాణ సామగ్రి సరఫరా, ఇతర అనుమానాలను ఇందులో నివృత్తి చేయనున్నారు. ఇందిరమ్మ యాప్ సర్వే సమయంలో సొంత స్థలం చూపిన ప్రాంతంలో లబ్ధిదారుడే ముగ్గు పోసుకోవాల్సి ఉంటుంది. మరోచోట కట్టుకుంటానంటే ఆ ఇంటిని అధికారులు రద్దు చేస్తారు. ముగ్గు పోసిన తర్వాత గ్రామ కార్యదర్శికి సమాచారం అందిస్తే క్షేత్రస్థాయికి వచ్చి ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ చేస్తారు. కనీసం 400 చదరపు అడుగులు కంటే తక్కువ కాకుండా ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుంది. ముగ్గు పోసే సమయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందదు. పునాది పూర్తయిన తర్వాతే మొదటి విడతలో భాగంగా రూ.లక్షను లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయనుంది. ప్రతి ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుకను అందించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన కూపన్లను తహసీల్దార్/ఆర్డీవో ద్వారా అందించనున్నారు. సిమెంటు, స్టీలు వంటి సామగ్రిని హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా తక్కువ ధరకు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఏఈ/ఎంపీడీవోలు పర్యటించి ఇంటి నిర్మాణం పూర్తయిన దశను బట్టి లబ్ధిదారుడికి జమ చేసే నగదు కోసం సిఫార్సు చేస్తారు. ఇప్పటికే అక్కడక్కడ ప్రీ-గ్రౌండింగ్ పూర్తి కాగా, మిగతా గ్రామాల్లో ఈ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

### 21 నియోజకవర్గాల్లో వెయ్యికిగా మంజూరు

ప్రభుత్వం మొదటి విడతలో 71,482 ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో 21 నియోజకవర్గాల్లో వెయ్యికిపైగా ఇవ్వనుంది. అత్యధికంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,528 ఇళ్లను అందించనుంది. మంథనిలో 1,952, బోథ్ 1,538, పరకాల 1,501, హుస్నాబాద్ 1,381, సిర్పూర్ 1,324, దుబ్బాక 1,271, పరిగి 1,264, బెల్లంపల్లి 1,206 జహీరాబాద్ 1,205, పెద్దపల్లి 1,198, కోదాడ 1,152, చొప్పదండి 1,121, పినపాక 1,113, దేవరకొండ 1,091, ములుగు 1,080, ఆసిఫాబాద్ 1,067, కొడంగల్ 1,046, అందోలు 1,040, తుంగతుర్తి 1,014, గజ్వేల్‌లో 1,001 ఇళ్లను అందించనున్నారు. మిగతా నియోజకవర్గాల్లో వెయ్యిలోపే ఎంపిక చేశారు.

# కులగణన సర్వే మళ్లీ చేయాలి


(మొదటిపేజీ తరువాయి)

కేటీఆర్ సమావేశమ య్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం అక్కడే విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.



### బీసీలకు 50 శాతానికి పైగా టికెట్లు ఇచ్చింది భారాసనే..

"బీసీల జనాభాను ఐదున్నర శాతం తక్కువగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేసింది. ఈ సర్వేతో బలహీనవర్గాల గొంతును కాంగ్రెస్ కోసింది. దీన్ని ఏ బీసీ బిడ్డా ఒప్పుకోడు. కామారెడ్డి సభలో చేసిన 42% రిజర్వేషన్ వాగ్దానాన్ని రేవంత్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. బీసీలకు రూ.లక్ష కోట్ల బడ్జెట్ పెడతామని, సబ్ ప్లాన్ తీసుకొస్తామని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో చెప్పించి.. ఏడాది గడిచినా ఒక్క రూపాయి కేటాయించలేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో, రేషన్ కార్డుల్లో, ఇళ్ల కేటాయింపుల్లో, ఆరు గ్యారంటీల్లో తమ వాటా తగ్గుతుందేమోనని అట్టడుగు స్థాయిలో ఉన్న ఎంబీసీలు, బీసీ బిడ్డలు భయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీనే కులగణన సర్వేను చిత్తుకాగితంతో సమానమని కాలబెట్టారు. మళ్లీ కులగణన చేస్తే.. మేము కూడా వివరాలు ఇస్తాం. భారాస పార్టీ మాత్రమే 50 శాతానికి పైగానే బీసీలకు.. పార్టీ పరంగా అసెంబ్లీ, పార్లమెంటు, స్థానిక ఎన్నికల్లో టికెట్లు ఇచ్చింది. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై సోమవారం నుంచి జిల్లా కేంద్రాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా భావజాల వ్యాప్తిని ప్రారంభిస్తాం. ఒకవేళ ప్రభుత్వం మొండి వైఖరితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతే.. ఏం చేయాలన్న దానిపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించాం. పార్టీ అధినేత కేసీఆర్‌కు నివేదించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తాం" అని కేటీఆర్ పేర్కొన్నారు.





# మణిపుర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా

**ఇంఫాల్:** మణిపుర్‌లో కొన్ని నెలలుగా కొనసాగుతున్న అల్లర్ల నేపథ్యంలో తీవ్ర విమర్శల్ని ఎదుర్కొంటున్న సీఎం బీరెన్‌సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. గవర్నర్ అజయ్‌కుమార్ భల్లాను కలిసి తనతో పాటు మంత్రివర్గమంతా రాజీనామా చేస్తున్నట్లు లేఖను అందజేశారు. దానిని గవర్నర్ ఆమోదించారు. ఆదివారం ఉదయం దిల్లీ వెళ్లిన బీరెన్ భాజపా అధ్యక్షుడు నడ్డా, కేంద్రమంత్రి అమిత్ షాలతో భేటీ అయ్యారు. అనంతరం ఇంఫాల్ చేరుకుని.. సాయంత్రం రాజీనామా సమర్పించారు. సోమవారం ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రవేశపెట్టాలని విపక్ష కాంగ్రెస్ నిర్ణయించిన తరుణంలో దానికి అవకాశం ఇవ్వని రీతిలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. సీఎం రాజీనామాతో ఈ సమావేశాలు చెల్లవని గవర్నర్ ఆదివారం రాత్రి విడిగా ఉత్తర్వులు జారీచేశారు.

### ఇప్పటికే ఆలస్యమైంది: ఖర్గే

రాజీనామా ఇప్పటికే చాలా ఆలస్యమైందని, మణిపుర్‌లో కల్లోలానికి ప్రధాని మోదీ అసలు బాధ్యుడని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మణిపుర్‌ని మోదీ మరిచిపోయారని, విదేశీ పర్యటనలు చేసే ఆయనకు ఈ రాష్ట్రానికి వచ్చే తీరిక మాత్రం లేదని విమర్శించారు. ప్రజా ఒత్తిడికి, సుప్రీంకోర్టు విచారణకు ఎట్టకేలకు సీఎం తలొగ్గారని లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు.

# కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదు

- కులగణన సర్వే పారదర్శకంగా జరిగింది
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా-భారాస లోపాయికారీ ఒప్పందం
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్:** తెలంగాణలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగిందని పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ ఎలాంటి ఆధారాలు లేకుండా ఈ సర్వేను తప్పుల తడక అంటున్నారని ఆయన విమర్శించారు. ఎంతో శాస్త్రీయంగా లక్షమందికి పైగా ప్రభుత్వ సిబ్బందిని పెట్టి ఇంటింటికి తిరిగి పరిశీలించి వివరాలను సేకరించినట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. సర్వేపై కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని హెచ్చరించారు. 2014లో సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని భారాస ఇప్పుడు మాట్లాడడం అనుచితమని పేర్కొన్నారు. బీసీలకు న్యాయం జరుగుతుంటే కేటీఆర్ భరించలేక పోతున్నారని ధ్వజమెత్తారు. సర్వేలో అసలు పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులు రీ-సర్వే గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా-భారాసలు లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేయడానికి భారాసకు అభ్యర్థులు కరవైనందున గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా పరోక్షంగా భాజపాకే మద్దతిస్తోందని ఆయన విమర్శించారు.

# బోనస్ ఇవ్వక రైతులను మోసం చేసిన ప్రభుత్వం


- రూ.432 కోట్ల బకాయిలు విడుదల చేయాలి
- సీఎం రేవంత్‌కు హరీశ్ బహిరంగ లేఖ

**సిద్దిపేట, ఫిబ్రవరి 09 :** కాంగ్రెస్ ప్రభుత్వం సన్నవడ్లకు బోనస్ ఇవ్వకుండా రైతులను మోసం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. 48 గంటలు కాదు.. 48 రోజులైనా రైతులకు బోనస్ డబ్బులు రాలేదని, ప్రభుత్వం, ఉత్తమ్ మాటలు ఉత్తరకుమార ప్రగల్భాలే అయ్యాయని దుయ్యబట్టారు. సన్నవడ్ల బోనస్‌కు సంబంధించిన రూ.432 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆదివారం హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖను ప్రదర్శిస్తూ సిద్దిపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "వరి ధాన్యం కొనుగోళ్లను నిలిపివేసి 50 రోజులు గడిచిపోతున్నాయి. ఇంతవరకు రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ కాలేదు. రెండో పంటకు సిద్ధం కావాల్సిన రైతులు ఆ డబ్బుల కోసం అధికారుల చుట్టూ తిరగడం దురదృష్టకరం. ఎన్నికల ముందు అడిగిందల్లా ఇస్తామని కోతలు కోసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అన్నింటికీ కోతలు పెడుతోంది. కందులకు బోనస్ ఇస్తామని చెప్పి కోత కోశారు. రాష్ట్ర రైతులు 10 లక్షల ఎకరాల్లో కంది పంటను సాగుచేస్తే వ్యవసాయ శాఖ మాత్రం 4 లక్షల ఎకరాలలోపు సాగు అయిందని నమోదు చేయడం విడ్డూరం. ప్రభుత్వ తప్పిదానికి రైతులు బలి కావాలా? పొద్దుతిరుగుడు పంట దిగుబడి వచ్చినా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని, ఆ రంగంలో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హరీశ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, భారాస నాయకులు మనోహర్‌రావు, రాజనర్సు, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి మరో ఉద్యమం: థామస్‌రెడ్డి



**నల్లకుంట :** టీజీఎస్‌ఆర్టీసీ పరిరక్షణతోపాటు కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరహాలో మరో ఉద్యమం తప్పదని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి అన్నారు. సమ్మె నోటీసిచ్చిన ఆర్టీసీ ఐకాసలోని మెజార్టీ కార్మిక సంఘాలను యాజమాన్యం వెంటనే చర్చలకు ఆహ్వానించకపోతే సమ్మె తప్పదని హెచ్చరించారు. స్పందన రాకపోతే మరో మూడు రోజుల్లో సమ్మె తేదీ ప్రకటిస్తామన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఆర్టీసీ టీఎంయూ రాష్ట్ర కమిటీ సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. జనవరి 27న ఆర్టీసీ ఐకాస ఆధ్వర్యంలో యాజమాన్యానికి సమ్మె నోటీసిచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా ఎండీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.



# మరణంలోనూ ఐదుగురికి ప్రాణం పోసిన డాక్టరమ్మ

**హైదరాబాద్, ఫిబ్రవరి 09 :** రోడ్డు ప్రమాదంలో తాను మరణించినా.. ఐదుగురికి కొత్త జీవితాన్ని ప్రసాదించింది ఆ డాక్టరమ్మ. కన్న కుమార్తెను కోల్పోయిన పుట్టెడు దుఃఖంలో కూడా అవయవాలు దానం చేసేందుకు ముందుకొచ్చి ఔదార్యం చాటుకున్నారు ఆమె కుటుంబ సభ్యులు. వివరాల్లోకి వెళితే.. ఎల్బీ నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ నంగి భూమిక నార్సింగ్ పీఎస్ పరిధిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయింది. జీవన్‌దాన్ ట్రస్ట్ చొరవతో డాక్టర్ నంగి భూమిక అవయవాలు దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. దీంతో ఆమె లివర్, కిడ్నీలు, గుండె, లంగ్స్‌ను ఐదుగురికి అమర్చేందుకు వైద్యులు నిర్ణయించారు. పుట్టెడు దుఃఖంలోనూ ఔదార్యం చూపిస్తూ అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చిన డాక్టరమ్మ కుటుంబ సభ్యులకు సెల్యూట్ అంటూ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ట్వీట్ చేశారు.

# కుంభమేళా కిటకిట..

### 200-300కి.మీ మేర ట్రాఫిక్ జామ్‌లు..!




**ప్రయాగ్‌రాజ్, ఫిబ్రవరి 09 :** మహా కుంభమేళాలో పాల్గొనేందుకు కోట్లాది మంది భక్తులు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. ఈ ఆధ్యాత్మిక సంబరం ప్రారంభమై 28రోజులు గడుస్తున్నా.. రద్దీ మాత్రం తగ్గడం లేదు. ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో కిక్కిరిపోతున్నాయి. మొత్తంగా దాదాపు 200-300 కి.మీ మేర ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్‌లే కనిపిస్తున్నాయి. గంటలపాటు యాత్రికులు వాహనాల్లోనే ఉండిపోతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. రద్దీని నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్న పోలీసులు మధ్యప్రదేశ్‌లోనే వేలాది వాహనాలను నిలిపివేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ అధికారుల నుంచి అనుమతి వస్తేనే వాటిని ముందుకు అనుమతిస్తున్నట్లు సమాచారం. కుంభమేళాకు వెళ్లే వాహనాలతో ప్రయాగ్‌రాజ్ దారులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. ప్రయాగ్‌రాజ్-కాన్పుర్, ప్రయాగ్‌రాజ్-లఖ్‌నవూ-ప్రతాప్‌గఢ్, ప్రయాగ్‌రాజ్-వారణాసి-మిర్జాపుర్, ప్రయాగ్‌రాజ్-రేవా వెళ్లే జాతీయ రహదారుల్లో మూడు రోజులుగా విపరీతమైన రద్దీ కొనసాగుతోంది. 48 గంటలుగా ట్రాఫిక్‌లోనే చిక్కుకున్నట్లు అనేక మంది ప్రయాణికులు పేర్కొంటున్నారు. 50 కి.మీ మేర దూరానికే 10 నుంచి 12గంటల సమయం పడుతుందని వాపోతున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. ప్రయాగ్‌రాజ్‌కు వెళ్తున్న వాహనాల రద్దీ దృష్ట్యా.. ఆదివారం నాడు మధ్యప్రదేశ్ పరిధిలోని అనేక జిల్లాల్లో ట్రాఫిక్‌ను ఎక్కడికక్కడే నిలిపివేశారు. రాష్ట్రంలోని కటనీ, మైహర్, రివా జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉన్నట్లు తెలుస్తోంది. సోమవారం వరకు ట్రాఫిక్‌ను ఎక్కడికక్కడే నిలిపివేస్తున్నామని, సురక్షిత ప్రాంతాలు చూసుకోవాలని కటనీ జిల్లా పోలీసులు ప్రకటించారు. రేవా-ప్రయాగ్‌రాజ్ రహదారిలో వాహనాలు ముందుకు వెళ్లే ప్రసక్తి లేదని జిల్లా పోలీసులు పేర్కొన్నారు. చాక్‌ఘాట్ తర్వాత విపరీతంగా రద్దీ ఉందని, దాంతో వాహనాలు నిలిపివేశామని రివా జిల్లా కలెక్టర్ ప్రతిభా పాల్ వెల్లడించారు. ట్రాఫిక్‌లో చిక్కుకున్న వారికోసం తాత్కాలిక వసతి, నీరు, ఆహారం అందించే చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

### ఒక్కరోజే కోటిన్నర భక్తులు..

కర్ణాటక, ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర, రాజస్థాన్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు కుంభమేళాకు తరలి వెళ్తున్నారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల వరకే సుమారు కోటి 41లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు అంచనా. దీంతో ఇప్పటివరకు మొత్తంగా 42కోట్ల మందికి పైగా ప్రయాగ్‌రాజ్‌ను దర్శించినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడించింది.

# ఆప్ పతనానికి ఇది ఆరంభం

ప్రశాంత్ భూషణ్



**దిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ పరాజయం పాలైన సంగతి తెలిసిందే. దీనిపై ఆప్ మాజీ నేత, న్యాయవాది ప్రశాంత్ భూషణ్ స్పందిస్తూ.. పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఓటమికి కేజ్రీవాలే కారణమని ఆరోపించారు. "పారదర్శకం, ప్రజాస్వామ్యం, జవాబుదారితనం కోసం రాజకీయాల్లో ప్రత్యామ్నాయ శక్తిగా ఉండాల్సిన పార్టీని.. కేజ్రీవాల్ చాలా తొందరగా అవినీతిమయం చేశారు. తన కోసం రూ.45 కోట్లతో 'శీష్ మహల్' నిర్మించుకున్నారు. లగ్జరీ కార్లలో తిరిగారు. ఆయన నిజమైన పాలనా విధానాన్ని మరిచారు. అవినీతి మార్గంలో ప్రభుత్వాన్ని నడిపారు. కానీ, దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వారంతా ఓటమి పాలయ్యారు. ఆప్ పతనానికి ఇది ఆరంభం అవుతుంది" అని వ్యాఖ్యానించారు. "రాజకీయాల్లోకి వచ్చిన కొత్తలో ఒక చిన్న గదిలోనైనా తాను జీవించగలనని కేజ్రీవాల్ చెప్పారు. కానీ, తర్వాత తన కోసం అద్దాల మేడను నిర్మించుకున్నారు. ఆనందం అనేది విలాసవంతమైన భవనంలో జీవించడం వల్ల దొరకదు. అది ప్రజలకు సేవ చేస్తేనే అసలైన సంతోషం కలుగుతుంది" అని పేర్కొన్నారు. కాగా.. ప్రశాంత్ భూషణ్ 2015లో ఆప్ నుంచి బహిష్కరణకు గురైన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా.. 27 ఏళ్ల నిరీక్షణ తర్వాత భాజపా దిల్లీ పాలన పగ్గాలను చేజిక్కించు కుంది. 70 అసెంబ్లీ స్థానాలకు గానూ.. 48 చోట్ల ఘన విజయం సాధించింది. వరసగా రెండు సార్లు గెలుపొందిన ఆమ్‌ఆద్మీకి మాత్రం ఈ సారి ఓటమి తప్పలేదు. 22 సీట్లకు మాత్రమే పరిమితమైంది. ఆప్ కీలక నేతలు కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా సహా పలువురు ఓటమి చవి చూశారు.

# చిలుకూరు అర్చకుడిపై దాడి

**సీఎస్ రంగరాజన్‌పై రామ రాజ్యం సేన ఘాతుకం**

**ప్రైవేటు సైన్యం ఏర్పాటుకు ఆర్థిక సాయానికి డిమాండ్**

**ఆలయ బాధ్యతలను అప్పగించాలని దౌర్జన్యం**

**ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి అరెస్టు**


**మిగతా వారి కోసం గాలింపు**



మొయినాబాద్: ఫిబ్రవరి 9 : రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు సీఎస్ రంగరాజన్‌పై 'రామరాజ్యం' అనే సంస్థ ప్రతినిధులు దాడికి పాల్పడ్డారు. అంతేకాకుండా.. రామరాజ్య స్థాపనకు కృషి చేయడం లేదంటూ దూషించారు. ఈ ఘటనపై ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ ఎంవీ సౌందర్‌రాజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. చిలుకూరు బాలాజీ ఆలయానికి వంశపారంపర్యంగా అర్చకుడిగా వ్యవహరిస్తున్న రంగరాజన్.. ధార్మిక వ్యవహారాలపై తరచూ స్పందిస్తూ ఉంటారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం ఘటన నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని సందర్శించి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేసిన సనాతన హిందూబోర్డు ఏర్పాటు డిమాండ్‌కు ఆయన మద్దతిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వీర రాఘవరెడ్డి అనే వ్యక్తి రామరాజ్యం పేరుతో హిందూధర్మంపై జరిగే దాడులను ఖండిస్తుంటారు. అయితే.. శుక్రవారం వీర రాఘవరెడ్డి 20 మంది రామరాజ్యం సభ్యులతో కలిసి చిలుకూరుకు వచ్చారు. నేరుగా బాలాజీ ఆలయ ప్రాంగణంలోని రంగరాజన్ ఇంటికి వెళ్లారు. "రామరాజ్య స్థాపనకు సహకరించాలి. ఉగాదిలోగా నేను ఏర్పాటు చేయాలనుకుంటున్న రామరాజ్య సైన్యానికి ఆర్థిక సాయం చేయాలి.

చిలుకూరు ఆలయాన్ని నాకు అప్పగించాలి" అంటూ రంగరాజన్‌ను బెదిరించారు. లేనిపక్షంలో అంతుచూస్తానంటూ హెచ్చరించారు. దానికి రంగరాజన్ తీవ్రంగా స్పందిస్తూ.. తాను నిబంధనల ప్రకారమే నడుచుకుంటానని, అడ్డదారిలో ఎవరికీ సహకరించేది లేదని తేల్చిచెప్పారు. దాంతో.. వీర రాఘవరెడ్డి ఆయనపై చేయిచేసుకున్నారు. రంగరాజన్‌ను ఓ మూలన కూర్చోబెట్టి.. తనకొచ్చిన శ్లోకాలు, పద్యాలను వల్లిస్తూ.. కాలంచెల్లిన భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ), భారతీయ నేర శిక్షాస్మృతి(సీఆర్‌పీసీ)లోని పలు సెక్షన్లను గురించి చెబుతూ.. దూషించారు. "నీకేం తెలుసు? నీకేం తెలియదు. అన్నీ తెలిసినట్లు ప్రవర్తిస్తున్నావ్" అంటూ తీవ్ర స్వరంతో బెదిరించారు. ఉగాది వరకు సమయమిస్తున్నామని హెచ్చరించి, అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ దారుణంపై ఎంవీ సౌందర్ రాజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు ప్రారంభించారు. అదే సమయంలో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీమ్(ఎసవోటీ) సమాంతర దర్యాప్తు ప్రారంభించి, సీసీకెమెరాల ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించింది. ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని ఆదివారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించింది. ఇతర నిందితుల అరెస్టుకు వేర్వేరు బృందాలు పనిచేస్తున్నాయని మొయినాబాద్ పోలీసులు తెలిపారు.

# తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం



**తిరుమల:** దేశవ్యాప్తం గా సంచలనం సృష్టించిన తిరుమ ల తిరుపతి దేవస్థానం మహా ప్రసా దం లడ్డు కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తి రుమల లడ్డు ప్రసాదలో తిరు మల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ లో కూ టమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత విచారణకు ఆదేశించడం తోపాటు కేసు నమోదు చేసిన విష యం తెలిసిందే. ఈ క్రమంలో తా జాగా లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవ హారంలో 4గురిని సిబిఐ దర్యాప్తు బృందం అరెస్టు చేసింది. దీంతో లడ్డు కల్తీ వ్యవహారంలో విచారణ వేగవంతం అవుతుందన్న సంకే తాలు అందుతున్నాయి. కాగా భోలే బాబా డైరీకి (రూర్కీ, ఉత్తరా ఖండ్) అప్పట్లో డైరెక్టర్లుగా పనిచే సిన విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణ వి డైరీ(పూనంబాక) సీఈవో అపూ ర్వ వినయ్ కాంత్ చావ్డా, ఎఆర్ డైరీ(దుండిగల్) ఎండి రాజు రాజ శేఖరన్ లను దర్యాప్తు బృందం అరెస్టు చేసింది. క్రై నెంబర్ 470/ 24లో అరెస్టు చేసి తిరుపతి కోర్టు లో వీరేందర్నీ హాజరు పరిచారు. దర్యాప్తులో అక్రమాలు బట్టబ యలు.. కల్తీ లడ్డు వ్యవహారంలో దర్యాప్తు వేగవంతం కావడంతో పాటు అవినీతి అక్రమాలు బట్టబ యలైనట్లు తెలుస్తోంది. నెయ్యి సరఫరా పేరులో అడుగడుగునా ఉల్లంఘనలకు పాల్పడ్డారు అక్ర మార్కులన్న ఆరోపణలు గు ప్పు మంటున్నాయి. ఎఆర్ డైరీ పేరుతో నెయ్యి సరఫరా టెండర్లు దక్కించు కున్న వైష్ణవి డైరీ ప్రతినిధులు పాల కవర్గంతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడినట్టు దర్యాప్ నివేదిక వెల్ల డిస్తోంది. ఎఆర్ డైరీ పేరు ముందు పెట్టి తప్పుడు డాక్యుమెంట్లు, సీళ్లు ఉపయోగించి మరీ వైష్ణవి డైరీ టెండర్ కథను ముందుకు నడి పించింది. రూర్కీలోని భోలే బాబా దగ్గర నుంచి నెయ్యి తెప్పించినట్లు వైష్ణవి డైరీ దొంగ రికార్డులు సృష్టిం చడం గమనార్హం. భోలే బాబా డైరీ కి ఇంత మొత్తంలో నెయ్యి సరఫరా సామర్థ్యం లేదని అధికారులు.

విచారణలో తేటతెల్లం చేశారు

సమగ్ర విచారణతో అక్రమాలను గుర్తించిన దర్యాప్తు బృందం మూ డు డైరీలకు చెందిన 4గురుని అ రెస్టు చేసింది.

# ముస్లింలను బీసీల్లో ఎలా చేర్చుతారు..?

**ఓట్ల కోసం ఒవైసీతో రేవంత్ కుమ్మక్కు**

**బీసీల స్థానాల్లో ముస్లింల పోటీకి కుట్ర**

**బీజేపీని అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తీ : సంజయ్**



**నల్లగొండ:** బీసీ జాబి తాలో ముస్లింలను ఎట్లా కలుపు తారు మీ జాతి ఏందన్నా, మీ అ య్య జాగీరనుకుంటున్నారా మేం బొట్టు పెట్టుకుంటాం, మాకు జన్మ నక్షత్రం ఉంటుంది, గోత్రనామాలుం టాయి, మొలదారం కట్టుకుంటాం, ఇది మా జాతి, ఒక జాతికి, ఇంకో జాతికి తేడా తెలుసుకోలేని మూరత్వపు పార్టీ కాంగ్రెస్, అసలు హిం దువులకు, ముస్లింలకు పోలికేమిటి హిందువులు అడుక్కోవాలా బిచ్చ గాళ్లను చేద్దామనుకుంటున్నారా అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. అసలు బీసీ సంఘా లు ఏం చేస్తున్నాయి ఎవరు అధికా రంలో ఉంటే వాళ్లకు వత్తాసు పలుకుతారా అంటూ మండిప డ్డారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతా ల్లోనూ బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేస్తారు వారి ఆధిపత్యమే కొనసాగుతుందన్నారు. జీహెచ్ఎం సీ ఎన్నికల్లో బీసీ స్థానాల్లో ముస్లిం లు పోటీ చేసి హిందువులకు అ న్యాయం చేసినప్పుడు హిందుత్వ వాదులు, బీసీ సంఘాలు స్పందిం చకపోవడంవల్లే ఈరోజు ఒవైసీ, రేవంత్ గ్యాంగ్ కలిసి బీసీలను దెబ్బతీయాలని ముస్లింలను బీసీ జాబితాలో కలిపే కుట్రకు తెరదీ శాయన్నారు. అగ్రకులాల ప్రజలు కూడా బీసీలకు జరిగిన అన్యా యంపై సానుభూతి తెలుపుతుం టే బీసీ సంఘాలు ఎందుకు నోరు మూసుకున్నాయని మండిపడ్డారు. బీసీలతోపాటు హిందువులంతా ఏకమై కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయ కుండా అధికారం చెలాయి స్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. ఓట్లు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ నేతలను హామీలెందుకు అమలు చేయలేదో నిలదీస్తూ గల్లాపట్టి అడగాలని పట్టభద్రులు, టీచర్లకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో భాగంగా ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాలలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీపైన, బీసీ సంఘా ల తీరుపైన నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన అభ్యర్థులే కరువయ్యారు. దేశ చరిత్రలో అధికార పార్టీకి మంచి అభ్యర్థులు కర-ౕవైపోవడం విచిత్రంగా ఉంది. ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించేం దుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటైనయ్. ఆ రెండు పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరింది. కాళేశ్వరం, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్ సహా పలు అవినీతి కేసుల్లో ఇరుక్కుపోయిన బీఆర్ఎస్ నేతలు అరెస్ట్ కాకుండా రక్షించేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని, అందుకు ప్రతిఫలంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టకుండా కాంగ్రెస్ ను గెలిపించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేస్తోంది. రెండు పార్టీలు కలిసి బీజేపీని గెలవనీయకూడదని కుట్ర పన్నాయి. రెండు పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. నేనడుగుతున్నా.... కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలి? నిరుద్యోగ భ్రుతి 4 వేల రూపాయలిస్తామన్నారు. 14 నెలలైంది. ఈ లెక్కన ప్రతి నిరుద్యోగికి కాంగ్రెస్ 56 వేల రూపాయలు బాకీ పడింది. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను గల్లా పట్టి 14 నెలల బకాయి ఇవ్వాలని నిలదీయండి. తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. కేవలం 25 వేల ఉద్యోగాలకే నోటిఫికేషన్ ఇచ్చి 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని దుష్ప్రచారం చేసుకున్నారు. మీ వద్దకు వచ్చే కాంగ్రెస్ నేతలను 2 లక్షల ఉద్యోగలేమయ్యాయని నిలదీయండి. 18 ఏళ్లు నిండి చదువుకునే ప్రతి మహిళకు స్కూటీ ఇస్తామన్నారు. ఒక్కటీ ఇవ్వలేదు. డిగ్రీ ఆపై చదువుకున్న మహిళలంతా మీ వద్దకు ఓట్లు అడగానికి వచ్చే కాంగ్రెస్ నేతలను స్కూటీ ఏమైందని నిలదీయండి.విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇస్తామన్నరు. ఓట్ల కోసం వచ్చే సీఎం, మంత్రులను భరోసా కార్డు ఎందుకివ్వలేదో, ఎప్పుడిస్తరో సమాధానం చెప్పాలని నిలదీయండి...ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షలాది మంది విద్యార్థులు అల్లాడుతున్నరు. కాలేజీలు మూతపడుతున్నయ్. పైసలివ్వనిదే సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికెట్లు లేకుండా ప్రైవేట్ కంపెనీల్లో ఉ ద్యోగాలిచ్చే పరిస్థితి లేకపోవడతో విద్యార్థులంతా అల్లాడుతున్నరు. ఓట్ల కోసం మీ వద్దకొచ్చే కాంగ్రెస్ నేతలను మా భవిష్యత్తును దెబ్బతీయడానికి మీరెవ్వరని నిలదీయండి... ఉద్యోగ, ఉపాధ్యాయులను నిండా ముంచుతున్న ప్రభుత్వం కాంగ్రెస్. రెండో పీఆర్సీ నివేదిక తెప్పించుకోకుండా, అమలు చేయకుండా గత బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగులను దారుణంగా మోసం చేసిందని చెప్పాలి. ఉద్యోగులకు 5 డి ఏ లు ఇవ్వకుండా తాత్సారం చేస్తోంది. 2023 మార్చి నుండి రిటైర్ అయిన ఉ పాధ్యాయుల, ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా అందించలేదు. డబ్బులివ్వలేక ఉద్యోగుల రిటైర్డ్ మెంట్ కాలాన్ని 65 ఏళ్ల కాలానికి పెంచారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇట్లనే చేసింది. కాంగ్రెస్ అదే బాటలో నడుస్తూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్న యువత భవిష్యత్తును నాశనం చేస్తోంది. ఆఖరుకు ఉపాధ్యాయులు,ఉ ద్యోగులు జీపీఎఫ్ లో తాము దాచుకున్న సొమ్మును, కూడా ఇవ్వకుండా నెలల తరబడి సతాయిస్తూ వాళ్ల ఉసురు తీస్తోంది. ఉద్యోగులు తమ ఆరోగ్యం దృష్ట్యానో ,కుటుంబ అవసరాల దృష్ట్యానో ,పిల్లల పెళ్లిళ్ల కోసమో జిపిఎఫ్ లో దాచుకున్న వారి డబ్బులను వారే విత్ డ్రా చేసుకుందాం అంటే చెల్లించలేని అసమర్థత స్థితిలో ఉన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఓటేయాలి? విద్యా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైపోయింది. రెగ్యులర్ ఎంఈఓలు, డిప్యూటీఈవో లు, రెగ్యులర్ డిఇవోలు లేక పర్యవేక్షణ లేక పాఠశాలలు దారుణంగా తయారయ్యాయి. సమీక్షలు లేవు. చదువు లేదు... అజమాయిషీ లేదు.. స్కూళ్లలో చాక్ పీసులకు పైసల్లేవ్... టాయిలెట్లు కడగడానికి స్కావెంజర్లు లేరు... ఆఖరికి విద్యాశాఖకు మంత్రి కూడా లేరు. అట్లాంటి పార్టీకి ఓటెందుకు వేయాలో చెప్పాలని నిలదీయండి... ఇవన్నీ అడుగుతుంటే కుల గణన పేరుతో బీసీ జనాభాను తగ్గించే కుట్రకు తెరదీశారు. కేసీఆర్ సర్కార్ చేసిన ఎస్కేఎస్ సర్వేలో 51 శాతం బీసీల జనాభా ఉంటే.... రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కుల గణన సర్వేలో 46 శాతానికి ఎట్లా పడిపోయినట్లు? ఎన్నికల సంఘం రాష్ట్రంలో 3.35 కోట్ల మంది ఓటర్లున్నారని చెబుతోంది. రేవంత్ సర్కార్ మాత్రం 3.7 కోట్ల మంది జనాభా మాత్రమే ఉన్నారని చెబుతోంది. మేధావులు, గణాంకాలు మాత్రం రాష్ట్ర జనాభా 4.3 కోట్లుందని అంటున్నారు. ఈ లెక్కన 60 లక్షల మంది ఎటుపోయినట్లు? కాంగ్రెస్ చంపేసిందా?

పైగా బీసీ జాబితాలో ముస్లింలను ఎట్లా కలుపుతారు? మీ అయ్య జాగీరనుకుంటున్నారా? మీ జాతి ఏందన్నా.... మీ అయ్య జాగీరనుకుంటున్నారా? మేం బొట్టు పెట్టుకుంటాం. మాకు జన్మ నక్షత్రం ఉంటుంది. గోత్రనామాలుంటాయి. మొలదారం కట్టుకుంటాం. ఇది మా జాతి. ఒక జాతికి, ఇంకో జాతికి తేడా తెలుసుకోలేని మూర[illegible]త్వపు పార్టీ కాంగ్రెస్. అసలు హిందువులకు, ముస్లింలకు పోలికేమిటి? హిందువులు అడుక్కోవాలా? బిచ్చగాళ్లను చేద్దామనుకుంటున్నారా అసలు బీసీ సంఘాలు ఏం చేస్తున్నాయి? ఎవరు అధికారంలో ఉంటే వాళ్లకు వత్తాసు పలుకుతారా? అంటూ మండిపడ్డారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోనూ బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేస్తారు? వారి ఆధిపత్యమే కొనసాగుతుంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి హిందువులకు అన్యాయం చేసినప్పుడు హిందుత్వ వాదులు, బీసీ సంఘాలు స్పందించకపోవడంవల్లే ఈరోజు ఒవైసీ, రేవంత్ గ్యాంగ్ కలిసి బీసీలను దెబ్బతీయాలని ముస్లింలను బీసీ జాబితాలో కలిపే కుట్రకు తెరదీశాయి. అగ్రకులాల ప్రజలు కూడా బీసీలకు జరిగిన అన్యాయంపై సానుభూతి తెలుపుతుంటే... బీసీ సంఘాలు ఎందుకు నోరు మూసుకున్నాయి. బీసీలతోపాటు హిందువులంతా ఏకమై కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలి.

అట్లాగే కాంగ్రెస్ వచ్చాక మొత్తం వ్యవస్థనే భ్రష్టు పట్టిస్తోందని, విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తోందని చెప్పాలి. అర్బన్ నక్సల్స్ చేతిలో తెలంగాణ విద్యా వ్యవస్థ బందీ అయ్యిందని మరోసారి గట్టిగా చెప్పాలి. విద్యా కమిషన్ లో నక్సల్స్ భావజాలమున్న వాళ్లకు చోటు కల్పించారని చెప్పారు. చివరగా "గన్నుల పాలన కావాలా?.... పెన్నుల పాలన కావాలా?" ఆలోచించాలని కోరాలి. తెలంగాణకే కేంద్ర బడ్జెట్ లో అన్యాయం చేసిందని, నిధులు కేటాయించాలనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. గత 11 ఏళ్లలో కేంద్రం తెలంగాణకు కేటాయించిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధం. అట్లాగే తెలంగాణలోని గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధులపై చర్చకు సిద్ధమా? శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా చెప్పాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, మనోహ ర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, నాగం వర్షిత్ రెడ్డి, కంకణాల నివేదిత రెడ్డి వీరెల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# దేవక్కపెల్లి లో వనదేవతలకు పూజలు

**మినీ జాతర ప్రారంభించిన ఆలయ కమిటీ సభ్యులు**



జనత న్యూస్ బెజ్జంకి : మినీ జాతరలో భాగంగా మండలంలోని దేవక్కపల్లి గ్రామంలో గల వనదేవతలైన సమ్మక్క సారక్కల గద్దెల వద్ద ఆదివారం జాతర కమిటీ సభ్యులు గ్రామస్తులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నట్లు జాతర కమిటీ చైర్మన్ జంగిడి సంజీవరెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెద్ద జాతర ఉంటుందని, సంవత్సరానికి ఒకసారి చిన్న జాతర ఉంటుందని, అందులో భాగంగా ఆదివారం వనదేవతలైన సమ్మక్క సారక్క ల గద్దెలను శుద్ధి చేసి పసుపు కుంకుమలతో అలంకరించి యాట పిల్లతో మొక్కులు సమర్పించి, చిన్న జాతర ఉత్సవాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఇట్టి జాతర ఫిబ్రవరి 15 వరకు ఉంటుందని ఈ సమయంలో భక్తులు వారి వారి మొక్కలు అమ్మవార్లకు చెల్లించుకోవాలని కమిటీ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో కొండం మల్లారెడ్డి, జంగిడి దేవా రెడ్డి, అటికం సత్తయ్య, జంగిడి సంతోష్ రెడ్డి, సుధ గోని భానుచందర్, కరివేద వెంకటరాజు, జనగాం మురళి, జనగం సతీష్, జనగాం కనకయ్య తదితల పాల్గొన్నారు.

# బేగంపేటలో హైమాక్స్ లైట్ల ఏర్పాటు

**ఎంపీ బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలిపిన గ్రామ పార్టీ శ్రేణులు.**





జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని బేగంపేట గ్రామంలో ఆనందయ్య మఠం మరియు పోచమ్మ దేవాలయం వద్ద కరీంనగర్ ఎంపీ మరియు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ఎంపీ నిధుల నుండి రెండు లక్షల విలువైనటువంటి ఐమాక్స్ ఎల్ఈడి లైట్లను ఏర్పర్చినట్లు బేగంపేట బిజెపి శ్రేణులు ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో లైట్లు ఏర్పాటు చేశారని, రానున్న కాలంలో గ్రామ అభివృద్ధికి తోడ్పడతారని, బేగంపేట గ్రామస్తుల తరఫున ఎంపీ కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బుర్ర మల్లేశం గౌడ్, బీజేవైఎం మండల సెక్రెటరీ గంప రవికుమార్, నాయకులు బుర్ర ప్రవీణ్ కుమార్ గౌడ్, జంగిటి వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు బుర్ర క్రాంతి కుమార్ గౌడ్, కొరివి అమర్నాథ్, రవి, కొరివి కొమురయ్య, గండికోట రాజు తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాకర్స్‌ని కలిసిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య



కరీంనగర్ జనతా న్యూస్: బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి , టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లు ఆదివారం కరీంనగర్లోని ఎస్ఆర్ఆర్ కాలేజీలో మార్నింగ్ వాకర్స్ ను కలిసి, జరగబోయే ఎన్నికల్లో బిజెపికి సపోర్ట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు , ఉద్యోగ ఉపాధ్యాయులు నుండి మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు అవకాశం ఇస్తే వాళ్లు ఏమి చేయలేదనే భావన పట్టబద్రుల్లో, టీచర్స్ లో ఉందన్నారు. అధికారంలో లేకపోయినా ఇక్కడ పట్టభద్రుల, విద్యారంగా , ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల కోసం కొట్లాడింది బిజెపి యే అన్నారు. అందుకే పట్టభద్రులు టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారన్నారు. పట్టభద్రులు టీచర్స్ బిజెపి పట్ల చూపుతున్న ఆదరణ విశ్వాసాన్ని మరింత పెంచుకోవడానికి ప్రయత్నిస్తామన్నారు. పట్టభద్రులు, టీచర్స్ తమ మొదటి ప్రాధాన్యత ఓటును బిజెపికి వేసి గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, వైద రామానుజన్ , బండ రమణారెడ్డి, పాదం శివరాజ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, రాగి సత్యనారాయణ , కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులకు, ప్రభుత్వానికి వారధిగా ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి : ప్రణవ్

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో 42 నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నుంచి మెజారిటీ ఇస్తాం.
- విద్యారంగ సమస్యలపై దృష్టి సారిస్తం..
- మెజారిటీతో నరేందర్‌రెడ్డి మండలికి వెళ్లడం ఖాయం.-
- విద్యావేత్తగా సామాన్య ప్రజలకు సేవ..



కరీంనగర్ జనతా న్యూస్: పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి భారీ మెజారిటీతో మండలికి వెళ్లడం ఖాయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సభకు ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో పాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును వృధా చేసుకోవద్దని, ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలని సూచించారు. హుజరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 13వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ అనుభంద సంఘాలు పనిచేసి హుజరాబాద్ నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. 42 నియోజకవర్గాలకంటే హుజురాబాద్ నుండే అధిక మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. మండలికి వెళ్లిన తదుపరి హుజురాబాద్ నియోజకవర్గానికి విద్యారంగంపై తగిన నిధులు కేటాయించాలని కోరారు. విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చిందని దాంట్లో భాగంగానే ఏడాది కాలంలోనే 55,000 మందికి నియామకపత్రాలను అందజేశామని తెలిపారు. 54 ఏళ్ల వయసులో 54 విద్యాసంస్థలను నెలకొల్పడం ద్వారా విద్యారంగం పట్ల నరేందర్ రెడ్డికి ఉన్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు..

లికాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని ఒక ఏడాది కాలంలోనే 55వేల ఉద్యోగాలు ఇచ్చి యువతకు భరోసా కల్పించారని పేర్కొన్నారు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో పారదర్శకంగా బదిలీలు, పదోన్నతులు జరుగుతున్నాయని గుర్తు చేశారు.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు.. ప్రైవేటు జూనియర్ డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న ఫీజు రియంబర్స్మెంట్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరో రెండు నెలల్లో పరిష్కరిస్తానని వెల్లడించారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను పునరుద్ధరించి ఈ లైబ్రరీగా తీర్చిదిద్దుతానని ఈ లైబ్రరీలుగా తీర్చిదిద్దుతానని తెలిపారు.. హుజురాబాద్ లైబ్రరీనీ 70 వేల రూపాయల సొంత నిధులతో శాశ్వత షెడ్డు నిర్మాణం చేపట్టినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి-స్వామిరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ సుగుణాకర్ రెడ్డి, ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ కోలిపాక శంకర్, హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్, హుజురాబాద్ పట్టణ, మండల మహిళా అధ్యక్షురాలు పుష్పలత, రాధ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు, సొల్లు బాబు, లావణ్య, లక్ష్మారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు దండ శోభ-విక్రమ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఉస్మాన్ పాష, వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి నామినేషన్

కరీంనగర్ జనతా న్యూస్: కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి నేడు నామినేషన్ వేయనున్నారు. ఉదయం 10:30 గంటలకు కరీంనగర్ %ంతీతీ% కాలేజి గ్రౌండ్ నుండి కలెక్టర్ వరకు ర్యాలీ గా వెళ్ళి నామినేషన్ వేయనున్నారు.. నామినేషన్ కార్యక్రమంలో నాలుగు జిల్లాల ఇంచార్జి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క , కొండా సురేఖ జూపల్లి కృష్ణారావు , జిల్లాల మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ,గ్రంథాలయ సంస్థల అధ్యక్షులు ,మాజీ జడ్పీటీసీలు , మాజీ మున్సిపల్ చైర్మన్లు , నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ,అనుబంధ సంఘాల అధ్యక్షులు ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# పట్టభద్రుల ఎం.ఎల్.సి అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి సిపిఐ సంపూర్ణ మద్దతు

**సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



కరీంనగర్ జనతా న్యూస్: కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సిపిఐ నేతలు జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి తెలిపారు. కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోని సిపిఐ జిల్లా కార్యదర్శిల సమావేశం ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది. సమావేశమునకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, ఈ.టి. నర్సింహ లు ముఖ్య అతిథులుగా హాజరై పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మద్దతు రాష్ట్ర పార్టీ నిర్ణయించిన విషయాన్ని తెలియజేశారు. పార్టీ నిర్ణయం ప్రకారం పట్టభద్రుల నియోజకవర్గంలో ఉన్నటువంటి పార్టీ శ్రేణులతో పాటు పట్టబద్రులందరినీ కలిసి నరేందర్ రెడ్డి ని గెలిపించడం కోసం పార్టీ నాయకత్వం కృషి చేయాలని సూచిం చారు. ఈ నేపథ్యంలోనే తన గెలుపు కోసం సిపిఐ సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సిపిఐ కార్యాలయానికి వచ్చి సమావేశంలో పాల్గొన్న వారిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యదర్శులు గెలుపుకు హామీ ఇచ్చారు. సమావేశంలో సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం. జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్. మంచిర్యాల జిల్లా కార్యదర్శి. రామడుగు లక్ష్మణ్ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి. ముడుపు ప్రభాకర్ రెడ్డి. హనుమకొండ జిల్లా కార్యదర్శి. కర్రే భిక్షపతి. నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్. నిర్మల్ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ తదితరులు పాల్గొన్నారు.

# 20% నిధులు కేటాయించాలి

## విద్యా ప్రమాణాల్లో 35వ స్థానానికి దిగజారి పోవడం శోచనీయం

## టి ఎస్ ఈ సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎన్.తిరుపతి




కరీంనగర్, జనతా న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులుకేటాయించాలని తెలంగాణ విద్యా పరీక్ష కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎన్ తిరుపతి డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత ప్రభుత్వం పదేళ్ల తమ పాలన కాలంలో అరకొర నిధులను కేటాయించి పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. అత్యంత ప్రాధాన్యమైన ఈ రంగానికి నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయం ఫలితంగా విద్యారంగ నాణ్యత ప్రమాణాలు పడిపోయాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 2025 - 2026 బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించి, ఆనిధులను పూర్తిగా ప్రభుత్వ విద్యారంగానికే వినియోగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రఘుశంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇతర రాష్ట్రాలు విద్యకు 14.7% శాతం నిధులు కేటాయిస్తుండగా, అందులో సగానికన్న తక్కువగా కేవలం 7.3% నిధులు మాత్రమే తెలంగాణ ప్రభుత్వం విద్యకు కేటాయించిందన విషయాన్ని గుర్తు చేశారు. కేటాయింపులు తక్కువగా ఉండటం వల్లనే విద్యా నాణ్యతలో తెలంగాణ రాష్ట్రం 35వ స్థానానికి దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలల్లో ,విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతులు, వనరులు లేక, బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు లేక విద్యా ప్రమాణాలు అడుగంటి పోతున్నాయని విమర్శించారు. మరో వైపు విద్యారంగంలో ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ వేగంగా జరుగుతోందని, ఈ పరిస్థితుల్లో విద్యా రంగంతో ప్రత్యక్ష సంబంధం కల్గిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉద్యమించడం ద్వారానే ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించు కోగలుగుతామని అన్నారు. తెలంగాణ విద్యా పరిరక్షణ రాష్ట్ర కమిటీ సభ్యులు వి.రాజిరెడ్డి మాట్లాడుతూ దేశంలో భీమారు రాష్ట్రాలుగా పిలువబడుతున్న ఉత్తర ప్రదేశ్ 13 శాతం, రాజస్థాన్ 18 శాతం, మధ్యప్రదేశ్ 16 శాతం, బీహార్ 18..4 శాతం నిధులను విద్యకు కేటాయించాయన్నారు. అలాగే దక్షిణాది రాష్ట్రాలలో తమిళనాడు 13.4%, కేరళ 14.8%, కర్ణాటక 12.9 శాతం, చివరికి ఆంధ్రప్రదేశ్ కూడా 12.75 % ఖర్చుపెట్టగా కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే విద్యకు 7.3 శాతం కేటాయించడం వల్ల ప్రభుత్వ విద్య పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాల అభివృద్ధి పనులు కూడా పూర్తి కావడంలేదని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగాన్ని ప్రాధాన్యతా రంగంగా గుర్తించి రాబోయే బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలని, పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు బోధన ,బోధనేతర సిబ్బంది ఖాళీలు పూరించాలని, ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో బదిలీలు, పదోన్నతులు నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ ప్రదర్శనలో టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.తిరుపతి, డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం.రఘుశంకర్ రెడ్డి, డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.రాజిరెడ్డి, డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.ఈశ్వర్ రెడ్డి, డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.నారాయణ రెడ్డి , పూర్వ కార్యదర్శి కె. చంద్రమౌళి, పూర్వ ఆడిట్ కమిటీ కన్వీనర్ డి.ఏసురెడ్డి ,టిపిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జానకి దేవి, తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కరీంనగర్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు, డిటిఎఫ్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష , ప్రధాన, కార్యదర్శులు ఆవాల నరహరి, జంకె రాంచంద్రారెడ్డి, తూముల.తిరుపతి, వేల్పుల బాలయ్య, డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజమౌళి, కార్యదర్శి ఎస్.అంజయ్య ,డిటిఎఫ్ ,టిపిటిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు ఏ.శ్రీనివాస్, టి.తిరుపతి, బి.రమేష్, టిపిటిఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, సీనియర్ ఉపాధ్యాయ నాయకులు కోల రాజమల్లు, డిటిఎఫ్ మండలాల ప్రధాన బాధ్యులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉప్పును తగ్గించే చిట్కాలు..!

**ఏ వంటకాల్లోనైనా సరే.. ఉప్పు, కారం సరిగ్గా ఉంటేనే దాని రుచి పెరుగుతుంది.. మన జిహ్వాకూ రుచిస్తుంది. అయితే కొంతమంది వీటి డోసు పెంచి వాడుతుంటారు. ఈ క్రమంలో ఉప్పు మితిమీరితే మాత్రం బీపీ, హైపర్‌టెన్షన్, మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. అందుకే ఉప్పును తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలను, ప్రత్యామ్నాయ మార్గాలను పాటించమంటున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందామా...**

- జామ పండు, పచ్చి మామిడి కాయ, మొక్కజొన్న.. వంటి వాటిపై ఉప్పు చల్లుకొని తినడం చాలామందికి అలవాటు. అయితే ఇలాగే తినాలని ఇష్టపడే వారు ఉప్పుకి బదులుగా నిమ్మ పొడి (నిమ్మతొక్కలను ఎండబెట్టి చేసే పొడి), ఆమ్‌చూర్ పొడి (మామిడి కాయల్ని ఎండబెట్టి చేసే పొడి), వాము, మిరియాల పొడి, ఒరెగానో.. వంటివి ఉపయోగించుకోవచ్చు.. తద్వారా ఉప్పును తగ్గించుకోవచ్చు.
- కూరలు వండుకునేటప్పుడు చాలామంది ముందే కారంతో పాటు ఉప్పు కూడా వేసేస్తుంటారు. కానీ కూర పూర్తిగా ఉడికిన తర్వాత.. దానిపై నుంచి కాస్త ఉప్పు చల్లినా రుచికి సరిగ్గా సరిపోతుందంటున్నారు నిపుణులు.
- సాస్‌లు, నిల్వ పచ్చళ్లు.. మొదలైన వాటిలో ఉప్పు మోతాదుకు మించి ఉంటుంది. ఇలాంటివి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఇలాంటి పదార్థాలు తీసుకోవడం బాగా తగ్గించాలి.
- పెరుగు, సలాడ్స్, పండ్లు.. వంటి వాటిలో కూడా ఉప్పు చల్లుకొని తినడం కంటే నేరుగా తినడమే మంచిది. తద్వారా వాటిలోని అసలు రుచి తెలుస్తుంది. అలాగే ఉప్పునూ తగ్గించుకున్నవాళ్లమవుతాం.
- ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయిలు పెరుగుతాయి. ఫలితంగా ముఖం, పొట్ట, ఇతర శరీర భాగాలు ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. అందుకే ఉప్పు మోతాదు క్రమంగా తగ్గించుకోవాలి.
- చాలామందికి డైనింగ్ టేబుల్‌పై ఉప్పు డబ్బా ఉంచడం అలవాటు.. అలాగే కొంతమంది తినేటప్పుడు ఉప్పు డబ్బాను తమ వెంటే ఉంచుకుంటారు. ఇలా కూడా ఎక్కువ ఉప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం వల్ల ఉప్పు వినియోగాన్ని తగ్గించుకోవచ్చు.
- ఒకవేళ ఇప్పటికే బీపీ, హైపర్‌టెన్షన్, గుండె సంబంధిత సమస్యలు.. ఉన్నట్లయితే రోజుకు ఎంత ఉప్పు తీసుకోవాలో వైద్యులను అడిగి తెలుసుకోండి. వారు మీ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఎంత మోతాదులో తీసుకోవచ్చో సూచిస్తారు.

# వెల్లుల్లి.. తింటున్నారా?



**ఉల్లిలాగే.. వెల్లుల్లి కూడా ఆరోగ్యానికి ఎంతో మంచిది. బరువు తగ్గించడం దగ్గర్నుంచి, రక్తహీనతను దూరం చేయడం దాకా.. వెల్లుల్లిని రోజూ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు పొందచ్చు అంటున్నారు నిపుణులు.**

## మెరుగయ్యే రక్తప్రసరణ..

వెల్లుల్లిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అది శరీరం లోపల రక్తం గడ్డ కట్టకుండా కాపాడుతుంది. ఇందులోని యాంటీ క్లాటింగ్ గుణాలే దీనికి కారణం. ముఖ్యంగా గుండె జబ్బుతో బాధపడే వారు వెల్లుల్లిని రోజూ తినడం వల్ల గుండెకు రక్తప్రసరణ మెరుగు పడి.. గుండెపోటు రాకుండా జాగ్రత్తపడచ్చు. కానీ వివిధ రకాల శస్త్రచికిత్సలు చేయిం చుకోబోయే వారు మాత్రం వెల్లుల్లి విని యోగం విషయంలో ఓసారి వైద్యుడిని సంప్ర దించి తగిన సలహా తీసుకోవాలని సూచి స్తున్నారు నిపుణులు.

## కొవ్వును కరిగిస్తుంది!

బరువు ఎక్కువగా ఉన్నవారు వెల్లుల్లి తినడం వల్ల త్వరగా బరువు తగ్గే అవకాశాలున్నాయి. కారణం వెల్లుల్లిలో ఉండే అలిసిన్ అనే పదార్థమే. అందుకే శరీరంలో పేరుకున్న అధిక కొవ్వును కరిగించడంలో వెల్లుల్లికి సాటి లేదు. ఇందులోని ఔషధ గుణాలు రక్తంలోని ట్రైగ్లిజరైడ్స్‌ని తగ్గించి, శరీర బరువును తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.





## వీటికీ మంచి మందే..!

వెల్లుల్లి తీసుకోని వారితో పోల్చితే.. తరచూ ఆహారంలో భాగంగా దీన్ని తీసుకునే వారిలో జలుబు, ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు తక్కువగా వస్తాయట! వీటితో పాటు వెల్లుల్లిలోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాల కారణంగా గొంతు సంబంధిత సమస్యలు బాధించవు. అందుకే గొంతు నొప్పితో బాధపడేవారు వెల్లుల్లిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

## రక్తహీనతను దూరం చేస్తూ..

ప్రస్తుత జీవనశైలిలో చాలామంది జంక్‌ఫుడ్స్‌కి అలవాటుపడి పోయారు. దీంతో తగినన్ని పోషకాలు అందవు. ఫలితంగా రక్తహీనతతో బాధపడేవారి సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతోంది. ఈ సమస్యను అధిగమించేందుకు సరైన ఔషధం వెల్లుల్లి. వెల్లుల్లిని రోజూ ఆహారంలో భాగం చేసుకునే వారు రక్తహీనత నుంచి త్వరగా బయటపడచ్చని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. వెల్లుల్లిలోని రసాయనాలు ఐరన్ విడుదలను ఎక్కువగా ప్రేరేపిస్తాయి. దీంతో అనీమియా సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు.



**పల్లీ చట్నీ, నువ్వుల చట్నీ, కొబ్బరి చట్నీ, కరివేపాకు చట్నీ, వివిధ రకాల కాయగూరలు–ఆకుకూరలతో చేసుకునే చట్నీలు.. ఇలా ఏదో ఒక పచ్చడి లేనిదే మన భోజనం పూర్తి కాదు. బయట హోటల్లో భోంచేసినప్పుడు కూడా ఏదో ఒక చట్నీ వడ్డించడం మనం చూస్తూనే ఉంటాం. మన ఆహారపుటలవాట్లలో చట్నీకి ఉండే ప్రాధాన్యం అలాంటిది! మరి, అలాంటి చట్నీని తయారుచేసుకోవడానికి మనం ఏం ఉపయోగిస్తాం..? మిక్సీ లేదంటే వెట్ గ్రైండర్ కదూ! సులభంగా, త్వరగా చట్నీ చేయడం పూర్తవుతుంది కాబట్టే అందరూ వీటి పైనే ఆధారపడుతుంటారు. కానీ అదే సమయంలో రోట్లో రుబ్బుకున్న పచ్చడి అందించే రుచిని ఇది అందించలేదని కూడా అంటుంటారు మన పెద్దవాళ్లు. మరి, మిక్సీలో రుబ్బుకున్న పచ్చడి కంటే రోట్లో చేసుకున్న పచ్చడికి ఎందుకంత రుచి వస్తుంది? దానివల్ల మన ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటి? తెలుసుకుందాం రండి..**



# రోటి పచ్చళ్లే మంచివట!



ఇడ్లీ, దోసె, వడ.. వంటి టిఫిన్స్‌లోకే కాదు.. భోజనంలోకీ వివిధ రకాల పచ్చళ్లను తినడం మనలో చాలామందికి అలవాటు! అయితే మిక్సీ, వెట్ గ్రైండర్ వంటి గ్యాడ్జెట్స్ వచ్చాక మనకు ఆ పని మరింత తేలికైంది. కానీ ఇలాంటి ఎలక్ట్రానిక్ పరికరాల్లో రుబ్బుకున్న పచ్చళ్లలో కంటే రోట్లో నూరుకున్న పచ్చడిలోనే ఎక్కువ పోషకాలు ఉంటాయంటున్నారు పోషకాహార నిపుణులు.

## వారానికి మూడుసార్లు!

మన భారతీయ పాకశాస్త్రంలో పచ్చళ్లది ప్రత్యేక స్థానం. మసాలాలు, ఫైబర్, ఫైటోన్యూట్రియంట్స్.. వంటి పోషకాలన్నీ వీటి ద్వారా మన శరీరానికి అందుతాయి. అందుకే వారానికి కనీసం మూడుసార్లు ఏదో ఒక పచ్చడిని ఆహారంలో భాగంగా తీసుకోవడం మంచిది. మీకు మరో విషయం తెలుసా? పచ్చళ్లను భోజనంలో.. అది కూడా లంచ్‌లో భాగంగా తీసుకోవడం వల్ల మధ్యాహ్నం భోంచేశాక వచ్చే ఒక రకమైన నిద్ర మత్తు, అలసటకు దూరంగా ఉండచ్చట. ఇక చట్నీ చేసే క్రమంలో వీటిలో వాడే పదార్థాలన్నీ పచ్చడి బండతో ముక్కలు ముక్కలు చేయడం వల్ల వాటిలోని సూక్ష్మ పోషకాలు, స్టెరోల్స్, ఫ్లేవనాయిడ్స్.. మొదలైనవన్నీ బయటికి విడుదలవుతాయి. ఆ చట్నీని తినడం వల్ల అవన్నీ మన శరీరానికి బాగా పడతాయంటున్నారు పోషకాహార నిపుణులు.

## మిక్సీ/గ్రైండర్‌లో ఎందుకు వద్దు?!

చాలామంది చట్నీ అనగానే మిక్సీ/వెట్ గ్రైండర్‌లో చేసేస్తుంటారు. త్వరగా పని పూర్తవడంతో పాటు ఎలాంటి అసౌకర్యం లేకుండా సులభంగా చట్నీ చేసేయచ్చని వారు భావిస్తారు. నిజానికి ఇలా మిక్సీలో చట్నీ చేయడం వల్ల వాటిలోని పోషకాలన్నీ నశించిపోతాయి. అదెలాగంటే.. మనం పచ్చడి కోసం వాడే పదార్థాల్లో ఉండే కొన్ని సూక్ష్మ పోషకాలు వేడికి తట్టుకోలేవు. కాబట్టి మిక్సీ/గ్రైండర్‌లో పచ్చడి చేసే క్రమంలో ఉత్పత్తయ్యే వేడి వల్ల ఇవన్నీ నశించిపోతాయి. అదే రోట్లో రుబ్బుకునే పచ్చళ్ల కోసం పచ్చడి బండను ఉపయోగిస్తుంటాం. ఇది ఉష్ణ నిరోధకం కాబట్టి పచ్చడి చేసే క్రమంలో వేడి పుట్టకుండా అందులోని పోషకాలన్నీ అలాగే నిక్షిప్తమై ఉంటాయి. ఇలా రోట్లో చేసే పచ్చడి వల్ల ఆయా పదార్థాల్లోని సుగుణాలన్నీ మన శరీరానికి అందుతాయి.. అలాగే చక్కటి రుచినీ ఆస్వాదించవచ్చు.



## ప్రయోజనాలెన్నో!

- ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. తద్వారా శరీరంలోని కణాలు రక్తంలోని గ్లూకోజ్‌ను మరింత సమర్థంగా ఉపయోగించుకుంటాయి.
- థైరాయిడ్ సమస్యతో బాధపడే వారు విపరీతమైన అలసటకు గురవుతుంటారు. అలాంటి వారు రోజూ తప్పనిసరిగా చట్నీ తీసుకోవడం మంచిది. తద్వారా ఆ అలసటను దూరం చేసుకోవచ్చు.
- అజీర్తి వంటి జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడే వారికి రోటి పచ్చళ్లు మంచి ప్రత్యామ్నాయం. ఎందుకంటే ఇవి జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి.
- 'డి', 'బి12'.. వంటి విటమిన్ల లోపం ఉన్న వారు రోజూ తీసుకునే ఆహారంలో చట్నీని తప్పనిసరిగా భాగం చేసుకోవాలి.
- ప్రెగ్నెన్సీ కోసం ప్లాన్ చేసుకునే వారు, సంతాన సమస్యలతో బాధపడే వారు కూడా రోటి పచ్చళ్లను రోజూ తీసుకోవడం వల్ల చక్కటి ఫలితం ఉంటుంది.
- గుండె ఆరోగ్యానికి కూడా రోటి పచ్చళ్లు చక్కగా ఉపయోగపడతాయి.
- కొలెస్ట్రాల్‌తో బాధపడే వారు కూడా రోటి పచ్చళ్లు నిరభ్యంతరంగా తినచ్చంటున్నారు నిపుణులు. మనం సాధారణంగా చట్నీ కోసం ఉపయోగించే కొబ్బరి, పల్లీ, నువ్వులు, అల్లం, వెల్లుల్లి, ఆకుకూరలు, కాయగూరల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. అలాగే ఇందులో మంచి కొవ్వులు కూడా ఎక్కువగానే ఉంటాయి.

# హిట్‌మాన్ షో

**కెప్టెన్ ఇన్నింగ్స్**
**భారత్ అలవోక విజయం**
**రాణించిన గిల్, జడేజా**
**సిరీస్ టీమ్‌ండియా కైవసం**
**డకెట్, రూట్ పోరాటం వృథా**

కటక్ : టీన్‌ఇండియా సారథి రోహిత్ శర్మ (90 బంతుల్లో 119, 12 ఫోర్లు, 7 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్ చెలరేగడంతో ఇంగ్లండ్తో మూడు మ్యాచ్ల వన్డే సిరీస్ న్ను మరో మ్యాచ్ మిగిలుండగానే భారత్ 2-0తో కైవసం చేసుకుంది. కటక్లోని బారాబతి స్టేడియం వేదికగా ఇంగ్లీష్ జట్టుతో జరిగిన రెండో వన్డేలో భారత్.. 4 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. రోహిత్ తో పాటు శుభ మన్ గిల్ (52 బంతుల్లో 60, 9 ఫోర్లు, 1 సిక్సర్), శ్రేయస్ అయ్యర్ (47 బంతుల్లో 44, 3 ఫోర్లు, 1 సిక్స్) మెరవడంతో ఇంగ్లండ్ నిర్దేశించిన 305 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్.. మరో 33 బంతులు మిగిలుండగానే ఛేదించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లీష్ జట్టు తరఫున జో రూట్ (72 బంతుల్లో 69, 6 ఫోర్లు), బెన్ డకెట్ (56 బంతుల్లో 65, 10 ఫోర్లు), లివింగ్టన్ (32 బంతుల్లో 41, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించారు. రవీంద్ర జడేజా (3/35) బట్లర్ సేనను మరోసారి తన స్పిన్తో కట్టడి చేశాడు. రోహిత్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.







### అయ్యర్ తోడుగా..

గిల్, కోహ్లి ఔట్ అయినా రోహిత్ దూకుడు తగ్గలేదు. అప్పటికే 80లలోకి వచ్చిన అతడికి శ్రేయస్ తోడవంతో భారత్ గెలుపు దిశగా మరింత వేగంగా దూసుకెళ్లింది. వుడ్ 23వ ఓవర్లో లాంగాన్ మీదుగా భారీ సిక్సర్ బాది 90లలోకి చేరిన హిట్మ్యాన్.. రషీద్ 26 ఓవర్లో రెండో బంతిని ముందుకొచ్చి లాంగావ్లో సిక్సర్గా మలిచి తన కెరీర్లో 32వ శతకాన్ని నమోదుచేశాడు. 76 బంతుల్లోనే అతడి శతకం పూర్తయింది. గత వన్డేలో దూకుడుగా ఆడిన అయ్యర్.. కటక్లోనూ అదే జోరు కనబరిచాడు. వుడ్ 29 ఓవర్లో 4, 4, 6 బాదాడు. లివింగ్టన్ 30వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయి షార్ట్ మిడ్వికెట్ వద్ద రషీద్ క్యాచ్ అందుకోవడంతో రోహిత్ అద్భుత ఇన్నింగ్స్ ముగిసింది. నాలుగో వికెట్కు రోహిత్, అయ్యర్ 70 పరుగులు జోడించారు. రోహిత్ నిష్క్రమించేటప్పటికే భారత్ విజయం దాదాపుగా ఖరారైంది. అయ్యర్ దురదృష్టవశాత్తూ రనౌట్ గా వెనుదిరిగాడు. కెవిల్ రాహుల్ (10), హర్దిక్ (10) నిరాశపరిచినా అక్షర్ పటేల్ (41 నాటౌట్), జడేజా (11 నాటౌట్) లాంఛనాన్ని పూర్తిచేశాడు.

### రాణించిన టాపార్డర్

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ టాపార్డర్ అదరగొట్టడంతో ఆ జట్టు భారీ స్కోరు సాధించింది. ఓపెనింగ్ ద్వయం డకెట్, సాల్ట్ (26) ఆరంభం నుంచే భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా డకెట్ అయితే బౌండరీలతో రెచ్చిపోయాడు. హర్షిత్, షమీ, హార్దిక్ బౌలింగ్లో ఓవర్కు రెండు ఫోర్లకు తక్కువ కాకుండా బాదాడు. డకెట్ దూకుడుతో షమీ (1/66), రాణా (1/62), పాండ్యా (1/53) భారీగా పరుగులిచ్చుకున్నారు. అయితే కెరీర్లో తొలి వన్డే ఆడుతున్న వరుణ్ చక్రవర్తి.. 11వ ఓవర్లో సాల్ట్ను ఔట్ చేసి భారత్కు తొలి బ్రేక్ నిచ్చాడు. ఇదే ఓవర్లో బౌండరీతో అర్ధ సెంచరీ పూర్తిచేసి ప్రమాకరంగా మారిన డకెట్ను 16వ ఓవర్లో జడేజా ఔట్ చేయడంతో రోహిత్ సేన ఊపిరి పీల్చుకుంది. స్పిన్నర్ల రంగప్రవేశంతో ఇంగ్లండ్ స్కోరు వేగం కూడా కాస్త నెమ్మదించింది. డకెట్ నిష్క్రమించినా రూట్, బ్రూక్ (31) కలిసి మూడో వికెట్కు 62 పరుగులు జోడించారు. బ్రూక్న రాణా బోల్తా కొట్టించాడు. అప్పటికే క్రీజులో కుదురుకున్న రూట్.. కెప్టెన్ జోస్ బట్లర్ (34) తో కలిసి ఇంగ్లండ్ను భారీ స్కోరు దిశగా నడిపించాడు. బట్లర్ను హార్దిక్ వెనక్కిపంపగా అర్ధ సెంచరీ తర్వాత రూట్ మరోసారి జడ్డూ మాయకు బలవడంతో ఇంగ్లండ్ ఆశలు ఆవిరయ్యాయి. ఆఖర్లో లివింగ్ స్టన్ మెరుపులతో ఆ జట్టు 300 పరుగుల మార్కును దాటింది.

### హిట్మ్యాన్ షో

ఇటీవల కాలంలో పేలవ ఫామ్తో సతమతమవుతూ ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ ముందు తీవ్ర ఒత్తిడిలో ఉన్న రోహిత్.. క్రీజులో కుదురుకుంటే తాను ఎంత ప్రమాదకర బ్యాటరో మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాడు. ఛేదనలో ఒత్తిడి ఉన్నా కటక్ హిట్మ్యాన్ తనదైన ఆటతీరుతో అభిమానులను అలరించాడు. ఇంగ్లండ్ అగ్రశ్రేణి బౌలర్లను క్లబ్ బౌలర్లుగా మార్చుతూ కటక్లో ఇంగ్లీష్ బౌలర్లతో కథాకళి ఆడించాడు. అట్కిన్సన్ వేసిన రెండో ఓవర్లో 4, 6తో పరుగుల వేటను మొదలుపెట్టిన అతడి దూకుడు ఇన్నింగ్స్ ఆసాంతం కొనసాగింది. సకిబ్ మూడో ఓవర్లో రెండో బంతిని కవర్స్ మీదుగా సిక్సర్ కొట్టిన కెప్టెన్.. అతడే వేసిన 5వ ఓవర్లో లాంగాఫ్ మీదుగా మరో భారీ షాట్ బాదాడు. భారత ఇన్నింగ్స్ ఏడో ఓవర్లో స్టేడియంలోని ఫ్లడ్లైట్లు మొరాయిండంతో కాసేపు ఆటకు అంతరాయం ఏర్పడింది. కానీ ఇదేమీ రోహిత్ ఏకాగ్రతను దెబ్బతీయలేదు. ఆ తర్వాత అతడి పరుగుల వేట మరింత పెరిగింది. వుడ్ బౌలింగ్లో లాంగాన్ మీదుగా సిక్సర్ బాదిన అతడు.. రషీద్ 9వ ఓవర్ల రెండు బౌండరీలతో 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తిచేశాడు. మరో ఎండ్లో గిల్ కూడా నాయకుడి అండతో రెచ్చిపోయాడు. రషీద్ ఓవర్లో స్లాగ్ స్వీప్తో సిక్సర్ కొట్టిన ఈ పంజాబ్ కుర్రాడు అతడే వేసిన 15వ ఓవర్లో రెండు బౌండరీలతో తన కెరీర్లో 15వ శతకాన్ని సాధించాడు. వీళ్లిద్దరి దూకుడుతో 16 ఓవర్లకే భారత స్కోరు వికెట్ నష్టపోకుండా 127 %ువీ% పరుగులుగా నమోదైంది. అయితే బౌలింగ్ మార్పుగా వచ్చిన ఓవర్టన్.. గిల్ను క్లీనా బౌల్ట్ చేయడంతో 136..... పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత వచ్చిన కోహ్లి (5) సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరాడు.

# ఆసిస్ 14 ఏళ్ళ తరువాత



గాలె: 14 ఏళ్ల విరామం తర్వాత ఆస్ట్రేలియా.. శ్రీలంకలో టెస్టు సిరీస్ గెలిచింది. రెండు టెస్టుల సిరీసన్ను ఆ జట్టు క్లీన్స్వీప్ చేసింది. రెండో టెస్టులో ఆసీస్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఓవర్నైట్ స్కోరు 211/8తో నాలుగో రోజు, ఆదివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన లంక., 231 పరుగులకు ఆలౌటైంది. కుశాల్ మెండిస్ (50) తన ఓవర్నైట్ స్కోరుకు మరో రెండు పరుగులే జోడించి వెనుదిరిగాడు. 75 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా ఒక వికెట్ కోల్పోయి అలవోకగా ఛేదించింది. ఖవాజా (27 నాటౌట్), లబుషేన్ (26 నాటౌట్) అభేద్యమైన రెండో వికెట్కు 37 పరుగులు జోడించారు. తొలి ఇన్నింగ్స్లో శ్రీలంక 257 పరుగులు చేయగా.. ఆస్ట్రేలియా 414 పరుగులు చేసింది. చివరగా 2011లో ఆసీస్.. శ్రీలంకలో టెస్టు సిరీస్ సాధించింది. అలెక్స్ కేరీ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డును అందుకున్నాడు. స్టీవ్ స్మిత్కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు లభించింది.

### కరుణరత్నే గుడ్బై,

శ్రీలంక మాజీ కెప్టెన్, ఓపెనర్ దిముత్ కరుణరత్నె అంతర్జాతీయ క్రికెట్కు గుడ్బై చెప్పాడు. సరిగ్గా వంద టెస్టులతో అతను కెరీర్ను ముగించాడు. ఆస్ట్రేలియాతో రెండో టెస్టే కెరీర్లో చివరి మ్యాచ్ అని అతను ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. శ్రీలంక 9 వికెట్ల తేడాతో ఓడిన ఈ మ్యాచ్లో దిముత్ రెండు ఇన్నింగ్స్ ల్లో వరుసగా 36, 14 పరుగులు చేశాడు. టెస్టు కెరీర్లో అతడు 39.25 సగటుతో 7222 పరుగులు చేశాడు. ఇందులో 16 సెంచరీలు ఉన్నాయి.


"క్రికెట్ మొదలు పెట్టినప్పుడు ఒక్క టెస్టు మ్యాచ్ ఆడితే చాలనుకున్నా, కానీ 100 టెస్టులు ఆడినందుకు గొప్పగా అనిపిస్తోంది. ఇంతకాలం నాకు మద్దతుగా నిలిచిన వాళ్లందరికీ కృతజ్ఞతలు" అని కరుణరత్నె చెప్పాడు. రిటైరైన సందర్భంగా కరుణరత్నెను ఐసీసీ కొనియాడింది. "దిముత్ లంక తరపున 100 టెస్టులాడిన ఏడో బ్యాటర్ మాత్రమే. క్రికెట్లో అత్యంత సంప్రదాయబద్ధమైన ఫార్మాట్లో అతను బ్యాటర్ గా గొప్ప ప్రదర్శన చేశాడు. గొప్ప నిబద్ధత కలిగిన అతను ఆటకు గొప్ప ప్రచారకర్త" అని ఐసీసీ చైర్మన్ జై షా ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

### ఆసీస్కు రెండో స్థానమే..

2023-25 ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ (డబ్ల్యూటీసీ) లీగ్ దశను ఆస్ట్రేలియా రెండో స్థానంతో ముగించింది. ఇప్పటికే డబ్ల్యూటీసీ ఫైనల్లో చోటు ఖాయం చేసుకున్న ఆ జట్టు.. తన చివరి సిరీస్లో శ్రీలంకను 2-0తో చిత్తు చేసినప్పటికీ అగ్రస్థానంలో ఉన్న దక్షిణాఫ్రికాను దాటలేకపోయింది. సఫారీ జట్టు 69.44 గెలుపు శాతంతో నంబర్వన్గా నిలవగా.. ఆసీస్ 67.54 విజయ శాతంతో రెండో స్థానం సాధించింది. ఈ రెండు జట్ల మధ్య జూన్ 11న డబ్ల్యూటీసీ ఫైనల్ జరుగుతుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా డిఫెండింగ్ ఛాంపియన్ కాగా.. దక్షిణాఫ్రికా తొలిసారి ఫైనల్ ఆడబోతోంది. గత రెండు పర్యాయాలు తుదిపోరుకు అర్హత సాధించిన భారత్.. తన చివరి రెండు టెస్టు సిరీస్లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియాల చేతుల్లో పరాజయం పాలవడంతో ఫైనల్కు దూరమైంది.

# సింధుకి గాయం

దిల్లీ: ఆసియా మిక్స్ డబుల్స్ టీమ్ ఛాంపియన్షిప్లో భారత్కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ షట్లర్ పి.వి.సింధు గాయం కారణంగా టోర్నీకి దూరమైంది. మంగళవారం నుంచి ఈనెల 16 వరకు చైనాలోని కింగ్డావోలో ఈ టోర్నీ జరుగనుంది. ప్రస్తుతం గువాహటిలో భారత జట్టుకు శిక్షణ శిబిరం కొనసాగుతోంది. "ఆసియా మిక్స్ టోర్నీకి జట్టుతో కలిసి ప్రయాణించట్లేదన్న విషయాన్ని బాధతో పంచుకుంటున్నా. 4వ తేదీన గువాహటిలో సాధన చేస్తున్నప్పుడు తొడ కండరాల్లో నొప్పిగా అనిపించింది. దేశం కోసం ఆడేందుకు భారీగా టేపింగ్ చేసుకుని ప్రయత్నించాను. కానీ గాయం నుంచి కోలుకునేందుకు నేను మొదట్లో ఊహించిన దానికంటే ఎక్కువ సమయం పడుతుందని ఎంఆర్ఐ స్కాన్లో తేలింది" అని 29 ఏళ్ల సింధు 'ఎక్స్'లో పేర్కొంది.





## 'మంగళవారం' సీక్వెల్ లో మత్తెక్కించే బ్యూటీ!

ఇటీవలే సస్పెన్స్ థ్రిల్లర్ 'మంగళవారం' చిత్రానికి అజయ్ భూపతి సీక్వెల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. పాయల్ రాజ్ పుత్ మెయిన్ లీడో పోషించిన 'మంగళవారం' మంచి విజయం సాధించడంతోనే అజయ్ సీక్వెల్ ఛాన్స్ తీసుకున్నాడు. అయితే ఈ సీక్వెల్ లో మాత్రం పాయల్ రాజ్ పుత్ మెయిన్ లీడ్ కాదని..మరో కొత్త భామని పరిశీలిస్తున్నట్లు ఇప్పటికే వెలుగులోకి వచ్చింది. కథ ఎక్కడ ముగించారో మళ్లీ అక్కడ నుంచే రెండవ భాగం కథ కొనసాగుతుంది కాబట్టి ఆపాత్రలో పాయల్ ఉంటుందని అంతా భావించారు. కానీ అజయ్ భూపతి హీరోయిన్ విషయంలో ఆ ఛాన్స్ తీసుకోలేదు. కొత్తభామ అయితే ఫ్రెష్ ఫీల్ ఉంటుందని పాయల్ పాత్రని రీప్లేస్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మెయిన్ లీడ్ కోసం ఫీమేల్ వేట కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ క్రేజీ బ్యూటీ పేరు తెరపైకి వచ్చింది. ఆమె శ్రీలీల. అజయ్ భూపతి రాసిన స్టోరీకి శ్రీలీల పర్ఫెక్ట్ గా సెట్ అవు తుందట. ఆ పాత్రకు వంద శాతం న్యాయం చేయగల నటి శ్రీలీల అవుతుందని బలంగా నమ్ముతున్నాడట.

శ్రీలీలకు ఇలాంటి హాట్ స్టోరీలు పడితే చెలరేగిపోతుంది. హాట్ కంటెంట్ కి హాట్ బ్యూటీ తోడైతే సినిమా లెవల్ కూడా పెరుగుతుంది. టాలీవుడ్ లో శ్రీలీల క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. హీరోయిన్ గా తనకంటూ ప్రత్యే కమైన గుర్తింపును దక్కించుకుంది. ఐటం పాటలతోనూ ఫేమస్ అయింది. యువతలో మంచి క్రేజ్ ఉంది. ఇలాంటి అంశాల్ని దృష్టిలో పెట్టుకునే 'మంగళవారం' సీక్వెల్ కి ఈ భామని పరిశీలిస్తున్నట్లు కనిపిస్తుంది. మరి శ్రీలీల ఎంట్రీ విషయంలో వాస్తవం ఎంత అన్నది తెలియాలి. ప్రస్తుతం శ్రీలీల హీరోయిన్ గా నాలుగు సినిమా లు చేస్తోంది. 'రాబిన్ హుడ్' లో నితిన్ సరససన నటిస్తోంది. అలాగే 'మాస్ జాతర'లో రెండవ సారి రవితేజ తెరను పంచుకుంటోంది. పవన్ కళ్యాణ్ సరసన 'ఉస్తాద్ భగత్ సింగ్' లోనూ నటిస్తోంది.



## అందాల ప్రగ్యా

వరుణ్ తేజ్‌తో కలిసి కంచె సినిమాలో ప్రగ్యా జైస్వాల్ నటించి మెప్పించింది. అంతకు ముందు చేసిన సినిమాలు పెద్దగా అలరించకున్నా కంచె సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. టాలీవుడ్‌లో మంచి గుర్తింపు దక్కించుకున్న ప్రగ్యా జైస్వాల్ ఆ తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్‌లో స్టార్‌డం దక్కించుకోలేక పోయినా అప్పటి నుంచి వరుసగా సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు 'డాకు మహారాజ్' సినిమాలో బాలకృష్ణకి జోడీగా నటించి మెప్పించింది. అంతకు ముందు అఖండ సినిమాలోనూ ప్రగ్యా జైస్వాల్ నటించి సక్సెస్‌ను దక్కించుకుంది. యంగ్ హీరోల సినిమాల్లో ఆఫర్లు రాకున్నా కెరీర్‌లో ఈ అమ్మడు ఇన్నాళ్లు కొనసాగడానికి ప్రధాన కారణం అందం అనడంలో సందేహం లేదు. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. ఆ వార్తల కారణంగా సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. కోలీవుడ్‌లోనూ ఈ అమ్మడికి అడపా దడపా ఆఫర్లు వస్తున్నాయి. బాలీవుడ్ నుంచి మెల్ల మెల్లగా ఈ అమ్మడు ఆఫర్లు సొంతం చేసుకుంటుంది. కానీ ఇతర భాషల్లో ప్రగ్యా జైస్వాల్‌కి సాలిడ్ హిట్ దక్కడం లేదు. అయినా అక్కడ ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది.

తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మరోసారి తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసింది. ఈసారి క్లోజప్ షో తో ప్రగ్యా కన్నుల విందు చేసింది. క్లీ వేజ్ షో తో ఆకట్టుకున్న ప్రగ్యా జైస్వాల్ మరోసారి తన అందంతో మెప్పించింది. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా మరికొన్ని సినిమాల్లో నటించే అవకాశాలు వస్తాయని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ అమ్మడు బాలకృష్ణకు జోడీగా అఖండ 2 సినిమాలో నటిస్తోంది. మరో సినిమాలోనూ ఈమె నటించబోతుంది. హిందీలో ఈమె నటించిన సినిమా ఇటీవల విడుదలై నిరాశ పరిచింది. త్వరలో మరో హిందీ సినిమా చేసే అవకాశాలు ఉన్నాయి.



## సినిమా సినిమాకీ లాంగ్ గ్యాప్.. రీజన్ చెప్పిన మృణాల్

ఏదైనా దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలంటారు పెద్దలు. అలా కాకుండా అంతా అయిపోయాక ఎంత చక్కబెట్టాలన్నా మొత్తం శూన్యంలానే కనిపిస్తుంది. ఇప్పుడు హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ది కూడా అదే సిట్యుయేషన్. మొదట బుల్లితెరపై సందడి చేసిన ఈ నార్త్ భామ తర్వాత మెల్లిగా సినిమాల్లోకి వచ్చి వెండితెరపై కనిపించింది. అయితే మృణాల్ తన సినీ జీవితాన్ని ముందుగా మొదలుపెట్టింది మరాఠీ సినిమాలతో. ఆ తర్వాత బాలీవుడ్ కు వెళ్లి అక్కడ పలు హిందీ సినిమాల్లో నటించింది. కానీ తన శ్రమకు తగ్గ ఫలితాన్ని మాత్రం మృణాల్ బాలీవుడ్ లో అందుకోలేక పోయింది. సరిగ్గా అదే టైమ్ లో మృణాల్ కు తెలుగులో సీతారామం సినిమాలో నటించే అవకాశం దక్కింది.

సీతారామంలో దుల్కర్ సల్మాన్ సరసన సీత పాత్రలో నటించిన మృణాల్ ఒక్క సినిమాతోనే టాలీవుడ్ ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. తన నటనతో అందరినీ మెప్పించి వావ్ అనిపించింది. దానికి తగ్గట్టే ఆ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సీతారామం తర్వాత మృణాల్ కు తెలుగులో వరుస పెట్టి అవకాశాలు వచ్చాయి. దీంతో ఇక మృణాల్ మళ్లీ వేరే ఇండస్ట్రీ వైపు చూసింది లేదు. రెండో సినిమాగా నాని తో చేసిన హాయ్ నాన్న సినిమా కూడా సూపర్ హిట్ అయింది. అదే టైమ్ లో మృణాల్ కు కోలీవుడ్ నుంచి శివ కార్తికేయన్ కు జంటగా ఏ ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఓ సినిమా ఛాన్స్ వచ్చింది. కారణాలేంటో తెలీదు కానీ మృణాల్ మాత్రం ఆ అవకాశాన్ని వద్దనుకుంది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com